ANDHRA PATRIKA, MADRAS.

అరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

300 256

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రికి
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ విడవర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచేగణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో చాంద్రమాన, దృక్సిద్ధాంతాంబ్రకారం గుణింపబడిన రెండువదలం తిథి, నక్షత్రాదులు వేర్వేరుగాచూపబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0.
రైలుఖర్చులు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేదపా కొనువారి పేరునామ ముఖపత్రమున ముద్రింపబడును. వివరములకు వ్రాయండి.
మేనేజరు - ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118 సంపుటం 37. సంచిక నెం. 318 వికృతి సం॥ మాఘ బ॥ పంచమి సోమవారం 26—2—1951 విడిపత్రిక వెల 1 అణా.

'కమ్యూనిస్టుచైనా సైనికస్థావరాలపై దాడికి అమెరికా వెనుకాడదు'

సుభాస్ బాబు రహస్య వివాహం: గత యుద్ధసమయంనాటి ప్రణయగాథ

'కుమార్తె' ప్రస్తుతం వియన్నాలో వున్నారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: నేతాజీ సుభాసు చంద్ర బోసు చివరి జులబావతు నిగూఢ జీవితపు విడనీవారమునుండి, విషయము లేను, వివేచనలోను కల్పనాతీతముగా జరిగిన యథార్థఘటనమై యుండుటవల్ల, మహా మహా నవలలోని వస్తువును గూడ తలదన్నజాలిన నరసమనోహర ప్రణయఘట్టముకటి బయటపడినది. యావజ్జీవమూ బ్రహ్మచారిగానే కాలము గడిపినారని ఖండితముగా నమ్మిన లోకము ఇది యొక వింతవార్త.

గాంధేయమైన కాంగ్రెసు పాలిటికి కండ పుండడం తీవంటి సుభాసుచంద్రబోసు చనిపోవునాటికి బ్రహ్మచారిగా చనిపోలేదని తుప్పుడు రూఢియైనది.

విభరిలో లలో ఆయన వివాహము చేసుకొన్నాడు వారికి ఒక కుమార్తెకూడ కలిగినది.

ఆ భార్యా బిడ్డ లిప్పుడు సజీవులైయున్నారు వియన్నాలో సుఖముగా నున్నారట.

ఈ వివాహవార్తయు, పుత్రికోదయ వార్తయు ఈ దేశములో చాలమంది యొద్ద ఉటయు వారికిది సరికొత్తవింత వార్తగా తోచుచున్నవి. అత్యాశ్చర్యకరమైన వాస్తవమే. కాని, మహాత్మాగాంధీ, సర్దార్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూలు మాత్రము ఇది యేనాడో తెలుసుకొనియున్నారని తెలియుచున్నది.

నేతాజీ కుమార్తెకు చదువు సంధ్యలకని ఆయనతండ్రి సర్దార్ పటేల్ డబ్బు ఖర్చుపెట్టినట్లు విశ్వసింపబడుచున్నది.

ఈ తల్లి బిడ్డల జీవితయాత్రకు ఏవో బాధలు కలుగకుండుటకు ఒకనిధిని ఏర్పాటుచేయవలెనని ప్రస్తుతము ప్రయత్నములు సాగుచున్నవి.

నేతాజీ కరచ్ఛాయద్రబోసుగారు చికిత్సా నిమిత్తం చివరిసారి, 1948 లో యూరోపుకు వెళ్లుచు డెన్మార్కు స్విట్జర్లాండులో తమ అమ్మనిభార్యను, ఆయనకుమార్తెను కలుసుకొన్నారుకూడ. జబ్బుతోఉన్న భావగారిని చూచుటకై ఆయమయ, ఆయమ్మాయియు స్విట్జర్లాండుకువెళ్లి, కొన్నాళ్లు శరత్ బోసుగారి చెంత ఉండినారు.

ఇదియా కు వచ్చి వేయబడా ఇక్కడఎందుకువచ్చిన అవస్థయిది?" అని శరత్ బాబు వారిని ఇండియాకు ఆహ్వానించినాడటకూడ. వారును వల్లెయన్నారట.

కడచిన చలికాలమునకే వారక్కడ ఉండియుండ వలసినది. మూట, ముల్లె కట్టుకొని కలకత్తా సన్నాహములను చేసుకొనియుండినారు. కాని, యింతలో శరత్ బాబు చావువార్త వినబడుటతో వారా ప్రయత్నము మానుకొన్నారు.

తొలి నమావేశము

సుభాసుబోసు 1935 లో వియన్నా వెళ్ళియుండిన విషయము, అక్కడ ఉన్నప్పుడే 'భారతదేశపు పోరాటము' అను గ్రంథమును ఆయన రచించినవసంగతి, దానిని ఆనాటి ఇండియా ప్రభుత్వము అంతు పేసి అడ్డినవైనము మీకు తెలిసినవే. ఆయన వియన్నాలో ఉండిన ఆ రోజులలోనే ఆయనకు ఎమిలీ షెంకీతో ప్రథమపరిచయ మేర్పడినది. ఆ గ్రంథరచన సందర్భములో వ్రాతప్రతిని పైపు కొట్టిపెట్టి ఆమె చాల సాయపడినదని సుభాసుబోసు ఆ గ్రంథమునకు వ్రాసిన పీఠికలో ఆయనకు కృతజ్ఞతనుకూడ వెల్లడించినాడు.

నాటి కాలేజ్లో తరువాత, నేతాజీ కలకత్తాలో తనయింటినుండి నరమానవుని రూపు కనపడకుండ అంతర్ధానమై, బెర్లిను చేరుకొని అక్కడ నుండియే భారత స్వాతంత్ర్యోద్యమమును లేవదీసి ఒక వ్యవస్థగా దానిని నిర్వహింప బూనుకొన్నప్పుడు సుభాసుబోసు రెండవ సారిగా షెంకీని కలుసుకొనుట తటస్థించినది ఆమె యందేర్పడిన విశ్వాసమును బట్టి తాను దలపెట్టిన ఆ వ్యవస్థకు కార్యదర్శిత్వము వహింప వలసినదిగా ఆమెను కోరినాడు ఆమెయు అందులకు సంతోషముతో అంగీకరించినది.

ఈ పరిచయము క్రమముగా ప్రణయముగా మారినది మంచి యుద్ధపు ముమ్మరము సమయములో వారిరువురు పెండ్లి చేసుకున్నారు. అప్పుడనుకొని అప్పుడు చేసుకున్న ఆ సడి ఇప్పుడు లేని వివాహతంతును పెనుకటి ఒక భారతీయ విప్లవవాది కండ్లార చూచిన దేదర్శనము కూడ కలదు.

'యూ-బోటు'లో ప్రయాణము

నేతాజీ ఆభార్యతో దాదాపుబక సంవత్సర

(2-వ పేజీ చూడుడు)

'విదేశీ సప్లయిలు లేకపోతే అమెరికా నిలవలేదు'

న్యూయార్క్ గవర్నర్ ఉద్ఘాటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 24: "ఇండియా మొదలయిన విదేశాలనుంచి అమెరికా రక్షణకు అత్యవసరంగా కావలసిన 71 రకాల సరకులు రావలసి ఉన్నవి. ఇవి లేకపోతే అమెరికా ఆత్మరక్షణకూడా చేసుకోలేదు. తనకు తానే ఏకాకిగా అమెరికా నిలబడలేదు" అని న్యూయార్క్ రాష్ట్ర గవర్నర్ డ్యూయీ నేడు సెనేట్ విదేశ వ్యవహారాల, సాయుధ బలాల సబ్ కమిటీల సంయుక్త సమావేశంలో ఉద్ఘాటించారు.

ఆటంబాంబులు తయారు చేయటంలో అవసరమయిన యురేనియం కూడా విదేశాల నుంచే రావలసి ఉన్నదని ఆయన అన్నారు. యూరపుకి అమెరికన్ సైన్యాలను పంపే సమస్యపై సాక్ష్యంఇస్తూ ఈయన ఈ అభిప్రాయాన్ని వెల్లడించారు.

కాంగ్రెస్ ఆమోదించే వరకూ యూరపుకి సేనలను పంపరాదని రిపబ్లికన్ సెనేటర్ కెనెత్ వెర్రీ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదిస్తే, "యూరపు విషయంలో మేమేమీ జోక్యం కలిగించుకునేది లేదు. మీ ఇష్టం ఉంటే దానిని మింగివేయవచ్చు" అని స్టాలిన్‌కి చెప్పటమే అవుతుందని ఆయన అన్నారు.

'యూరపు రక్షణకే అమెరికా శ్రద్ధవహించాలి'

హెరాల్డ్ ఇక్కు అభిప్రాయం

క్లీవ్లాండు, (ఓహియో) ఫిబ్రవరి 24: ఇది వరకు అమెరికా ప్రభుత్వ స్వదేశాంగ కార్యదర్శిగానుండిన హెరాల్డు ఇక్కు గారు నిన్న పత్రికాప్రతినిధులతో యిట్లు చెప్పిరి.

అమెరికా ప్రభుత్వము కొరియా వ్యవహారములోనుండి బయటకువచ్చి అయిరోపా రాజ్యాల రక్షణకు తన శక్తినంతను కేంద్రీకరించవలెను. 88 అక్షాంశరేఖ గమనము దాటి యుండవలసినదికాదు. కొరియా యుద్ధరంధ్రములోనికి సైనాసేనలు ప్రవేశించి మనలను ఎదిరించిపోరాడునని ముందుగానే మనకు తెలిసియుండెను. నాగరిక లోకములయొక్క భవిష్యదభివృద్ధి యంతయును అమెరికా ఖండమునుయొక్కయు, యూరోపు ఖండము యొక్కయు క్షేమాభివృద్ధిని బట్టి యుండును. కొరియా యుద్ధంలోనే అమెరికా చిక్కుకొని యుద్ధంచేస్తూ యుండేయెడల, అమెరికాయొక్క జనసాశనము విపరీతముగా నుండును. అమెరికా నిర్వీర్యమగును.

జనరల్ కాలిన్స్ హెచ్చరిక

కొరియాలో కమ్యూనిస్టులు దుశ్చర్యలకు దిగితే ప్రతిక్రియ: అమెరికన్ భూతల సైనికదళాధిపతి ప్రకటన

న్యూయార్కు, ఫిబ్రవరి 24: కొరియాలో కమ్యూనిస్టులు నౌకలతోగాని, విమానాలతోగాని తమమీద దాడిచేయడానికి ఒకవేళ దిగారో తక్షణమే తాము ఇల్లా చైనాలోని నౌకాస్థావరాలమీదా, భూసైన్యాల స్థావరాలమీదా ఒక్కపెట్టున దండయాత్ర ప్రారంభిస్తామని అమెరికన్ భూసైన్యశాఖాధిపతి జనరల్ లాటన్ కాలిన్స్ ఈవేళ ప్రకటించినట్లుగా అమెరికన్ పత్రికలు వ్రాశాయి.

గర్భగుడిలో శత్రువు ఇక దాక్కోడానికి వీలుండదు; ఇంతకాలమూ పాటించిన మర్యాదలు అప్పుడిక పాటించవలసిన అవసరం వుండదు. యుద్ధంయొక్క స్వరూపమే అప్పుడు మారిపోతుంది. కొరియాలో పోరాడుతున్నది ప్రధానంగా అమెరికన్ సైన్యాలే గనక మేము స్వతంత్రించి ఈ పని చేసినా మమ్మల్ని ఎవరూ ఏమీ అనడానికి వీలుండదు. అదీగాక ఆత్మరక్షణకు ఇలాంటి చర్య జరపవలసి వచ్చినప్పుడు, మిత్రరాజ్యాలు అందుకు ఆమోదిస్తాయనే నా నమ్మకం.

ఒక సెలనుంచీ కొరియా యుద్ధపరిస్థితి పూర్తిగా మారిపోయింది. కమ్యూనిస్టు సైన్యాలను సమితి సైన్యాలు గుక్కతిప్పుకోనివ్వకుండా దెబ్బలుతీశాయి. సుశిక్షితులైన సైనికులనేకమంది మృతనష్టమైపోయారు. ఇంతటి అపారనష్టం జరుగుతూవుంటే ఏ దేశమూ ఆశ్చర్యకాలం తాళుకోలేదు. వారికి ఎంత సైన్యం అయినా వుండనీగాక; దాంతోమనకు ఇప్పుడు నిమిత్తంలేదు."

జపానుకు అదనంగా రెండు అమెరికన్ డివిజన్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 24: జపాన్‌కు బయలుదేరి వెళ్ళడానికి సిద్ధంగా ఉండ వలసినదని రెండు నేషనల్ గార్డు డివిజన్లను ఆదేశించినట్లు అమెరికా సైన్య శాఖ నేడు ప్రకటించింది.

"రష్యన్ సామ్రాజ్యపు సరిహద్దులలో ఉన్న జపానుకు ఎక్కువ భద్రత కల్పించే నిమిత్తం ఈ చర్య తీసుకొనడమైనదని" కూడా ఆప్రకటనలో ఉన్నది.

మార్చి నెల అంతంలో బయలు దేరడానికి ఆ రెండు డివిజన్లు సంసిద్ధంగా ఉండాలట. వాటికి జపాన్‌లో అదనంగా శిక్షణ ఇవ్వదలుస్తున్నట్లు సైన్యశాఖ వివరించింది.

ఢిల్లీలో అఖిలభారత శాంతి మహాసభ

బెర్లిన్, ఫిబ్రవరి 24: ఢిల్లీలో అఖిలభారత శాంతి మహాసభ జరపబడుతుందని భారత ప్రతినిధి డా॥ మనకొలాల్ అటల్ నేడిక్కడ ప్రపంచశాంతి సంఘ సమావేశంలో ప్రకటించారు. అయితే ఎప్పుడు జరిగేదీమాత్రం వివరించలేదు.

వేరుసెనగ ఎగుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: వేరుసెనగ కాయలు, వేరుసెనగనూనె సరఫరా చేయడానికి అంగీకరిస్తూ ప్రత్యేకంగా ఒడంబడిక చేసుకొనని దేశాలకు, ఈసందర్భంలో తిరిగి ఉత్తరువులు జారీచేసే పర్యంతం ఆ సరకులు ఎగుమతి చేయడానికి అనుమతులు ఈయకూడదని భారతప్రభుత్వం నిశ్చయించింది.

వలసల స్వతంత్ర ప్రతిపత్తిపై మలాన్ ప్రతీపభావాలు: కెనడా ఖండన

అటావా విదేశాంగశాఖ ప్రకటన

అట్టావా, ఫిబ్రవరి 24: ఇటీవల ఆఫ్రికాలోని బ్రిటిష్ వలసరాజ్యమైన "గోల్డుకోస్టు" ప్రజలకు బ్రిటిష్‌వారు స్వపరిపాలనాధికారము నొసంగిరి. ఈ కారణముచేత బ్రిటిష్ దక్షిణాఫ్రికా ప్రధాన మంత్రియగు డా॥ డేనియలు మలానుగారు కేపుటవునులో పత్రికా ప్రతినిధితో మాట్లాడుచు బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాలకూటమును గురించి నిన్న యీ క్రిందిరీతిగా తమ అభిప్రాయములను వెల్లడించిరి.

బ్రిటిష్ కామనువెల్తు రాజ్యాలకూటములోనికి కొత్త స్వతంత్ర స్వపరిపాలిత రాజ్యములు చేరుచున్నవి. బ్రిటిష్ వలసరాజ్యములోని నల్లజాతులవారికి స్వపరిపాలనాధికారము నొసంగుటవల్ల యీ స్వపరిపాలిత రాజ్యములు కామనువెల్తు కూటములో సభ్యత్వమును పొంది చేరుచున్నవి. ఈ విధంగా బ్రిటిష్‌వారు వ్యవహరించేయెడల, బ్రిటిష్ కామనువెల్తు భిన్నాభిన్నమై అంతరించగలదు."

పైరీతిగా డేనియలు మలాను చెప్పిన విషయములను జోహానెస్బర్గులోని "డైట్రాన్సువాలరు" అను పత్రికయున్ను కేపుటవునులోని డైలర్గరు అను పత్రికయున్ను ప్రకటించెను. ఇవి రెండు దక్షిణాఫ్రికా ప్రభుత్వ పక్షపత్రికలు.

పైరీతిగా ప్రకటింపబడిన డా॥ మలానుగారి అభిప్రాయములను ఖండించుచు కెనడా ప్రభుత్వ విదేశాంగ శాఖాధికారులు యీ క్రిందిరీతిగా విమర్శించిరి.

ఇండియాకు, పాకిస్తానుకు, సింహళమునకు స్వాతంత్ర్యమును నొసంగుటకుముందుగా ఆ విషయమై బ్రిటిషు కామనువెల్తులోని రాజ్యాలకు బ్రిటను ముందుగా తెలియజేసెను. అందుకు కెనడాప్రభుత్వము ఆక్షేపించదలంచియుండినయెడల ఆక్షేపించి యుండేది. కాని, అందుకు కెనడా ఆమోదించి యుండెను. కనుక కామనువెల్తు కూటములో కొత్త స్వతంత్ర రాజ్యములను చేర్చుటకు పూర్వము కామనువెల్తు రాజ్యాలలో బ్రిటను సంప్రతించుట లేదనేమాట అసత్యము. తనతాలూకు అశిత రాజ్యాలకు స్వపరిపాలనాధికారము నిచ్చుట విషయములో కామనువెల్తు కూటములో కల్ల అగ్రస్థానము వహించిన బ్రిటను స్వయంప్రేరితముగా అందుకు పూనుకొనవచ్చును.

దక్షిణాఫ్రికాలోని "జోహానెస్బర్గుస్టార్" అను ప్రభుత్వ ప్రతికూలపక్షపత్రిక యిలా విమర్శించింది. కామనువెల్తు కూటములోచేరియున్న రాజ్యాలతో బ్రిటను ముందుగా సంప్రతించి అటుపిమ్మటనే కొత్త రాజ్యాలను కామనువెల్తుకూటములోనికి చేర్చుందుటకు పూనుకొనవలెను. అని జేనియలు మలానుగారు చెప్పినమాట సత్యముగా నేయున్నది. కాని, యూరోపియనుజాతులు కానటువంటి వారిని కామనువెల్తు కూటములో చేర్చకూడదని డా. మలానుగారు పల్కినమాటలు అప్రశస్తంగా ఉన్నవి. నల్లజాతులు నివసించే ప్రాంతాలను ప్రత్యేకంగా పేరుపెట్టవలసనియే డా. మలానుగారి సంకల్పం.

'జోహానెస్బర్గు సండే ఎక్స్‌ప్రెసు' అనే పత్రిక యిలావ్రాసింది. ఇండియా, పాకిస్తాను, సింహళములలోని ప్రజలు నల్లరంగుప్రజలు అనే కారణంచేత వారికి స్వరాజ్యం యివ్వకూడదనిన్నీ, ఆ రాజ్యాలకు బ్రిటిషు కామనువెల్తు కూటములో సభ్యత్వము ఉండకూడదనియు డా. మలాను వాదించెను.

బ్రిటన్‌లో అంతటా ఫిబ్రవరి 23 వ తేదీన రైల్వే సమ్మె ప్రారంభం కావడానికి ఆరు గంటలు ముందుగా రైల్వే అధికారులు, కార్మికులు తోరిగట్లు జీతాన్ని పెంచటానికి అంగీకరించి రాజీ చేసుకున్నారు.

రైస్‌పూల్సు భవిష్యత్

ప్రభుత్వ పునఃపరిశీలన

మదరాసు, ఫిబ్రవరి 25: రివిన్యూ బోర్డువారి ప్రతిపాదన ననుసరించి చట్టరీత్యా కేమనింగు అమలు జరుగబోవు ప్రాంతములలో తోకు వ్యాపారులకు బదులు రైస్‌పూల్స్‌ను వుంచుటగురించి ప్రభుత్వము వారు మరల పరిశీలన చేయుచున్నట్లు తెలియుచున్నది.

ఇటీవల ప్రభుత్వమువారు జారీచేసిన వుత్తర్వులో పూల్సులో సభ్యులుగ వున్న వారిని వారి పూర్వప్రవర్తనను గమనించి రేషన్ దుకాణదార్లుగ మార్చ వచ్చునియు, సాధ్యమైనంత వరకు దళారీలను తగ్గించుట ప్రభుత్వ వుద్దేశ్యమనీ చెపుతూ ఆర్థిక స్తోమతుగల వారు లభ్యమయ్యే చోట తోకు వ్యాపారులను నిర్ణయించ వలెనని కలెక్టర్లకు తెలిపియుండిరి.

అందుమీద రివెన్యూ బోర్డువారు సాధ్యమైనంత వరకు దళారీలను తగ్గించుట మంచిదని వ్రాసినందున ప్రభుత్వము వారు మరల రైస్‌పూల్సు గురించి పరిశీలించుచున్నట్లు తెలియుచున్నది.

'ప్రభుత్వోద్యోగులలంచగొండితనం నిర్మూలనకు ప్రజలు తోడ్పడాలి'

విశాఖజిల్లా రైతుకాంగ్రెస్ స్థాపనసందర్భంలో మంత్రి సంజీవరెడ్డిగారి ప్రసంగం

విజయనగరి, (విశాఖజిల్లా) ఫిబ్రవరి 23: జిల్లాలోని రైతులు, రెండువేలమందికైగా నిన్న యిక్కడ సమావేశమై, అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీకళా వెంకటరావు, మద్యపాన నిషేధామాత్యులు శ్రీనీలం సంజీవరెడ్డి, చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులు, శ్రీ టి. వెంకట్రరాయశర్మగారల సమక్షంలో, జిల్లాకాంగ్రెస్ రైతుసంఘమును నెలకొల్పుకొన్నారు. విశాఖజిల్లాలో ఎన్నడూ, వానలు లేకగాని, పంటలుపోయినా, యీ విజయనగరి తాలూకాను బాధపడి ఎరుగదు. అయితే ఊరికంతకు సాగయ్యేభూమి ఎనిమిదివందల ఎకరములే నిరంతరము ప్రవహించే కొండవాగు సస్యశ్యామలమైన బయళ్లు రమణీయ దృశ్యములు. నాయకులరాక సందర్భంలో, గ్రామప్రజలు, పచ్చని తోరణాలతో, పందిళ్లతో గ్రామమును శోభాయమానంగా అలంకరించారు.

సమావేశం సాయంసంధ్యా సమయమున, జాతీయగీతములతో ప్రారంభమైనది. పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి, బగ్గాం అప్పారావు గారలు శ్రీ వెంకటరావుగారిపై వ్రాసిన పద్యాలు చదివారు. శ్రీమతి టి. జే. శాంతమ్మగారు, పదవులకున్న బాధ్యతలను గురించి వ్రాసినపాటలు పాడారు.

జిల్లాబోర్డు అధ్యక్షులు గొర్రెపాటి బుచ్చి అప్పారావుగారు, ప్రారంభ వచనములలో విజయనగరికి సకల సదుపాయములు యేర్పాటు చేసేందుకు గంజికోట ప్రాజెక్టు నిర్మాణము చేస్తే, ఒక్క విజయనగరికాక, చుట్టుపట్టగ్రామాదులకు లాభదాయకమగుననీ, యీ ప్రాజెక్టుకు 20 లక్షలు అంచనా వేయబడినదనీ, యీ విషయములో ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు తెప్పకండా సహాయము చేసెదనన్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే కమ్యూనల్ జి. ఓ. ను రద్దుచేయుట అత్యవసరమనిగూడ అన్నారు. శృంగవరపుకోట తాలూకా కాంగ్రెస్ సంఘము అధ్యక్షులు భూమిరెడ్డిస్వామినాయుడు, విజయనగరం తాలూకా రైతుసంఘం తరఫున మేమరి అప్పారావుగారు శ్రీ కళా వెంకటరావుగారికీ శ్రీ నీలం సంజీవరెడ్డిగారికీ, సన్మానపత్రములు వినతిపత్రములు సమర్పించారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సన్మాన

(2-వ పేజీ చూడుడు)

కాంగ్రెసు ప్రజాస్వామ్యపక్ష స్థాపన

కృపాలనీతో టాండన్ సంభాషణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఈ నెలజున కాంగ్రెసు ప్రజాస్వామ్యపక్షనాయకుడు, ఆచార్య జె. బి. కృపాలనీతో ఒక గంటసేపు సంభాషణలు జరిపారు. కాంగ్రెస్ సంస్థలో ఐకమత్యం పునరుద్ధరించే విషయంపై వారిరువురుచర్చించి ఉంటారని తెలుస్తున్నది.

అఖిలభారతకాంగ్రెసుసంఘ కార్యాలయ భవనంలో తనగదిలో పనిచేసుకుంటున్న కాంగ్రెసు అధ్యక్షుడు ఆకస్మికంగా ఆ కార్యాలయానికి ప్రక్కనే ఉన్న కృపాలనీ గృహానికి నడిచివెళ్ళారు.

నాలుగుసెలలక్రిందట స్థాపన జరిగిన ప్రజాస్వామ్యపక్షంపై తమకు ఏర్పడిన విభేదాల పరిష్కారానికి వారిరువురు ముఖాముఖిచర్చలు జరపడం ఇదే మొదటిసారి.

కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం రేపు యిక్కడ సమావేశమై అఖిలభారత కాంగ్రెసు సంఘం అహ్మదాబాదు సమావేశంలో కాంగ్రెసు ఐకమత్యంపై చేసిన తీర్మానాన్ని అమలుపరచడానికి వున్న మార్గాలపై చర్చలు జరుపుతుంది.

క్రిందటి సమావేశంలో మిగిలిపోయిన విషయాలనే యీసమావేశంలో పరిశీలిస్తారు. రేపటి సమావేశానికి ఒక ఎజెండా లేదు.

కాంగ్రెసులోని వివిధవర్గాలవారిని ఐక్యం చేసి, ఏకోన్ముఖంగా నడిపించడానికి అనువరించవలసిన విధానాన్ని భారతి ప్రధాని పండిత నెహ్రూ సూచించవచ్చునని తెలుస్తున్నది.

నేపాల్ ప్రజాపరిషత్తుకు ప్రతినిధుల ఎన్నిక

ఖట్మాండు, ఫిబ్రవరి 25: నేపాల్‌లో రాబోతున్న ఎన్నికలకు అభ్యర్థులను నియమించే నిమిత్తం నేపాలీ కాంగ్రెసు మాతృకాప్రసాద్ కోయిరాలా, సూర్య ప్రసాదు ఉపాధ్యాయ, కృష్ణప్రసాదు ఉపాధ్యాయ, తిపుర హార్ సింగ్, డా॥ దిగంబర్ ఝాగార్లతో ఒక పార్లమెంటరీ బోర్డును ఏర్పాటుచేసింది

నేపాలీ కాంగ్రెసు 15 మంది సభ్యులతో కొత్త కార్యవర్గాన్ని కూడా యేర్పాటుచేసింది. అందులో ముగ్గురు మంత్రులు కూడా వున్నారు.

బ్రిటన్‌తో రాయబారాలకు సోవియెట్ రష్యా సంసిద్ధత

లండన్ లేఖకు మాస్కో ప్రత్యుత్తరం

లండన్, ఫిబ్రవరి 25: బ్రిటన్‌తో రాయబారాలు ప్రారంభించడానికి తాము సిద్ధంగానే వున్నామని చెబుతూ రష్యన్ ప్రభుత్వం, వ్రాసిన ప్రత్యుత్తరాన్ని సహాయ విదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో నిన్నను బ్రిటిష్ రాయబారి సర్ డేవిడ్ కెల్లీకిఅందజేశాడు.

రష్యాతో సహకరించాలనే వుద్దేశ్యమే బ్రిటన్ విరమించుకున్నట్టు వారి చర్యలవల్ల స్పష్టమౌతున్నదని రష్యన్ ప్రభుత్వం ఆ లేఖలో ప్రత్యారోపణ చేసింది. బ్రిటన్ రష్యాల మధ్య వ్యవహారాలు బాగుపడేమార్గం నిజంగా ఏదైనా చూపగల్గితే దానిని తాము సంతోష పూర్వకంగా అనుసరిస్తామని రష్యన్ ప్రభుత్వం వ్రాసింది.

బాన్‌లో పశ్చిమ జర్మనీ ప్రత్యేక ప్రభుత్వాన్ని నెలకొల్పడం, బ్రిటిష్ అమెరికన్ ఆక్రమిత ప్రాంతాలను ఏకీకరించటం, పశ్చిమ జర్మనీని సశస్త్రీకరించడం, ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికా, పశ్చిమ యూరోపియ యూనియన్‌లలో పాల్గొనడం ఇవి అన్నీ బ్రిటన్ చేసిన అపచారాలుగా రష్యా చేర్కొన్నది.

మలయా మొదలైన దేశాలలో స్వాతంత్ర్యోద్యమములను తాము ప్రోత్సహిస్తున్నామనడం అర్థంలేనిమాట అనీ, ఘర్షణలు, తుపానులు మొదలైన ప్రకృతి విపర్యాయాలకు తాము చెందుతూ భాగ్యవంతులమా దీనికి తాము అంతే భాగ్యులమనీ రష్యా చెప్పింది.

కలకత్తా, ఫిబ్రవరి 24: పశ్చిమబెంగాలులో పీరభూమిజిల్లాలో నూరివద్ద మయూరాక్షి రిజర్వాయరు ప్రాజెక్టుకు సంబంధించిన మస్సాంజోరి ఆనకట్టకు భారతి ప్రభుత్వాన్యశుభకైన డా॥ రాజేంద్రప్రసాదుగారు శంఖుస్థాపన చేయుటకై కలకత్తాకు వచ్చిరి. అచటినుండి నేటిరాత్రి స్పెషలు రైలుమీద మారీకి వెళ్ళిరి.

మధ్యకొరియా యుద్ధరంగంలో కమ్యూనిస్టు సేనల తీవ్రప్రతిఘటన

టోక్యో, ఫిబ్రవరి 25: మిత్రసేనలు కొరియాలో 5 రోజులనుంచీ నడిపిస్తున్న 'శత్రువధ వ్యూహం' ఈ వేళ మరింత తీవ్రకమ్యూనిస్టు ప్రతిఘటనను ఎదుర్కొన్నది. కొమన్వెల్తు సేనలమీద కొండలమీదనుంచి కమ్యూనిస్టులు తీవ్రంగా ఫిరంగి కాల్పులు జరిపారు.

అయితే ఇప్పుడు సమితి సేనలు జేరినది కమ్యూనిస్టుల అగ్ర స్థావరాలేనని సమితి సైన్యాధికారులు భావిస్తున్నారు. కమ్యూనిస్టులు సేవూలుకు మొదలుకొని హోంసది ఉత్తరపు గట్టునే సేవూలోకి 30 మైళ్ళలో ఉన్న యాంగ్ ప్యాంగ్ వరకూ, అక్కడి నుంచి కొండలకు అడ్డంగా నురి 25 మైళ్ళు ఉన్న హూయెంగ్ సాంగ్ వరకూ రక్షణ శ్రేణిని ఏర్పాటు చేసుకోగలరని భావించబడుతున్నది. మిత్రసేనల ఎడమ భాగానికి ఎదురుగా 15 వేల మంది కమ్యూనిస్టులు దృఢ రక్షణలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తున్నది.

హూయెంగ్ సాంగ్‌లోకి అమెరికన్ అగ్రదళాలు ప్రవేశించినట్లు నిన్న వార్త వచ్చినది. ఇది రహదారిగా కూడలి అయిన హోంజాకి 12 మైళ్లు ఉత్తరంగానూ, 38 వ అక్షాంశ రేఖకు 36 మైళ్లు దక్షిణంగానూ ఉన్నది.

సేవూలోకి 15 మైళ్లు తూర్పున ఒకచోట నిన్న అమెరికన్ టాంకులు, కమ్యూనిస్టు టాంకులు హోనసదికి ఎదురెదురు గట్లమీద నిలబడిపోరాడినవి. ఇందులో 2 కమ్యూనిస్టు టాంకులు నాశనమైనట్లూ, ఒకటి బహుశా నాశనమై ఉండవచ్చునని తెలుస్తున్నది.

మొరాకో సుల్తాన్

కాసాబ్లాంకా, ఫిబ్రవరి 24: ఫ్రెంచి ప్రభుత్వం వొత్తిడికి లొంగిపోయి, మొరాకో రాజు సుల్తాన్ సిసి హమమ్మద్ చెన్ యూసెఫ్ ఈవేళ తన మంత్రివర్గాన్ని రద్దు చేశాడు. ఫ్రెంచి ప్రభుత్వానికి ప్రతికూలమైన ఇస్టిక్లాల్ (జాతీయపక్షం) పార్టీసభ్యులకు ఈ మంత్రివర్గంలో అధికసంఖ్యాబలం వుంది. మంత్రివర్గ సభ్యులందర్నీ సుల్తానే రాష్ట్రాలలో కొత్తవి పదవులకు నియమించాడు; 8 రోజులక్రితం ఈ కొత్త ఉద్యోగాల్లో చేరవలసిందని వారికి సుల్తాన్ ఆజ్ఞ.

మొరాకో స్థితిగతులనురించి ఫ్రెంచి ప్రభుత్వంతో చర్చించడానికి ఫ్రెంచి రసిడెంటు జనరల్ జుయిన్ నిన్న పారిస్ వచ్చాడు.

సోవియెట్ సైన్యానికి చైనా ప్రధాని కృతజ్ఞత

లండన్, ఫిబ్రవరి 24: కొరియన్ ప్రజాసైన్యం, కొరియాలో చైనా వలంటీర్లు సోవియట్ సైన్యాన్ని చూసి అనేకవిషయాలను గ్రహించకలిగారనీ, ఇందుకు సోవియట్ సైన్యంపట్ల తాను కృతజ్ఞతను ప్రకటిస్తున్నానని చైనా ప్రధాని చౌఎన్ లేను పల్లడించినట్లు న్యూ చైనా వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

EVEREST M-16



అలాస్కానుండి అస్సాంవరకు సంపులో శ్రేష్ఠమైనవని వాటిని కొనినవారు పెయుచున్నారు కొనినవారు. అమ్మకముల తర్వాత మా సర్వీసు సాటిలేనిది.

సోల్ ఏజంట్లు: వాటర్ సప్లయి స్పెషలిస్టు లిమిటెడ్., 23-24 నెల్సన్ స్క్వేర్. మద్రాసు. మైయర్సు ఆటోమాటిక్ పంపు

అత్యుత్తమ పరిశుభ్రీకరణం...



చలవకు — స్నానమునకు

వాషింగ్ సోపు తయారుచేయువారు: మెడికేటెడ్ సోపు

ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మదరాసు.

EAZ-13-50

పాకిస్థాన్‌తో వ్యాపారం

కరాచీ చర్చల సాఫల్యం

కరాచీ, ఫిబ్రవరి 24: ఇండియా పాకిస్థాన్లు మళ్లీ పరస్పర వ్యాపార వాణిజ్యాలు ప్రారంభించుకోడానికి నిశ్చయించాయి.

వ్యాపార ఒప్పందానికిముందు ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులూ కొన్ని ప్రాథమిక సంతకాలు చేస్తారని తెలుస్తున్నది. యీ ఒప్పందాన్ను ఉభయ ప్రభుత్వాలు దగిలినాను ఆమోదించవలసి వుంటుంది. ఉభయ దేశాల మధ్య ఈ ఒప్పందానికంటె జరిగే లావాదేవీలలో ఇండియా పాకిస్థాన్ల రూపాయలనే నజరాణీ చేసుకోటం జరుగుతుందని, ఒప్పందానికి అంతా, ఒకపక్షం రెండో పక్షానికి ఇవ్వదలే ముత్తాన్ని స్టెర్లింగులో చెల్లించాలని నిశ్చయించారని తెలుస్తున్నది. అంటే దీన్ని బట్టిచూస్తే పాకిస్థాన్ రూపాయి యొక్క ప్రస్తుతపు విలువను భారతప్రభుత్వం గుర్తించినట్టే అర్థం అవుతోందని కొందరు పాకిస్థాన్ వ్యాపార వర్గాలవారు, బొంబాయి వ్యాపార వర్గాలూకూడా వ్యాఖ్యానించారు.

ఒప్పందానికి ఫిబ్రవరి 28 వ తేదీన అమలులోకి వస్తుంది. భారత ప్రతినిధివర్గ నాయకుడు ఎన్. ఆర్. పిళ్లైగారు ఈ వేళ రాత్రి పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, సంభాషణలుఫలప్రదమయాయి; ఆదివారంమధ్యాహ్నం న్యూఢిల్లీకి తిరిగివెళతాను. దీన్ని బట్టి మీకు తోచిన వ్యాఖ్యానాలు మీరు చేసుకోవచ్చు" అన్నారు.

పాకిస్థాన్ మంత్రివర్గం ఆదివారం ప్రొద్దున 10 గంటలకు సమావేశమై ఈ ఒప్పందానికు పరిశీలిస్తుందని పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడు ప్రకటించాడు.

సోమవారంనాడు న్యూఢిల్లీనుంచి కరాచీ నుంచి ఈ ఒప్పందానికి గురించి ఏకకాలంలో ప్రకటనలు వెలువడుతాయి. ఇండియా పాకిస్థాన్ ప్రతినిధులు శనివారంరాత్రి కూడా సంభాషణలు జరుపుతూనే వున్నారు. సంభాషణలు రాత్రికి బహుశా పూర్తిఅవుతాయనీ, ఒకవేళ కాకపోతే రాకపోవచ్చునని ఒక పాకిస్థాన్ ప్రతినిధి అన్నాడు.

ఇండియా పాకిస్థాన్లకు జరుగబోయే ఈ ఒప్పందానికి కాలపరిమితి 16 నెలలనీ తెలుస్తున్నది. దీనికింద పాకిస్థాన్ ఇండియాకు జనుము పత్తి, ఆహారధాన్యాలు, గొడ్డుచర్మాలు రవాణాచేస్తుంది. దీనికి బదులుగా ఇండియా పాకిస్థాన్‌కు బొగ్గు, ఉక్కు, ఇనుము, సిమెంటు, మాకులు, బట్టలు సప్లయిచేస్తుంది. ఒప్పందానికి లోబడిన వస్తువులను ఓపెన్ జనరల్ లైసెన్సుకింద పరస్పరం రవాణా చేసుకోనిస్తారనికూడా అనుకుంటున్నారు.

భూమికోత నిరోధక సంఘాలు

మదరాసు, ఫిబ్రవరి 23: మదరాసు ప్రభుత్వమువారు ఇండియా ప్రభుత్వమువారి అనుభవజ్ఞుల శిఫార్సును అమోదించుచూ వ్యవసాయమంత్రి అధ్యక్షుడుగ 12 మంది సభ్యులతో భూమికోత నిరోధక మండలిని ఏర్పాటు చేయవలెనని వుత్తరువుచేసిరి.

ఈమండలివారు నీటికోత, భూమికోత, పర్వతప్రాంత వ్యవసాయము మొదలగు విషయములలో సలహా యిచ్చెదరు.

ఇండియా ప్రభుత్వమువారి ప్రవీణులు గత ఆగస్టులో రాష్ట్రములో పర్యటించి భూమికోత నివారణగురించి అనేక శిఫార్సులు చేయుచు ఒక బోర్డును నియమించవలెనని సూచించిరి.

వ్యవసాయ మంత్రిగాక 11 మంది సభ్యులుగల ఈ బోర్డుకు కౌంటర్ బండింగ్ అసిస్టెంటు వ్యవసాయ ఇంజినీర్ కార్యదర్శిగ వుండెదరు. ఈ సందర్భమున డిప్యూటీ డైరెక్టరు హోదాగల వ్యక్తిని సాయిల్ కన్సర్వేషన్ ఆఫీసరుగ నియమించవలెనని ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

భూమిశిస్తు రిమిషనులు

మదరాసు, ఫిబ్రవరి 24: రెవిన్యూమంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు విలేఖరులతో మాట్లాడుచు కౌలమానను బాగుండవందున భూమిశిస్తు రిమిషన్‌గురించి త్వరలో వుత్తర్వులు చేయుదుమని తెలిపిరి. కలెక్టర్ల నివేదికలననుసరించి విరిన్యూబోర్డువారి శిఫార్సులను ప్రభుత్వమువారు త్వరలో పరిశీలించెదరనికూడ వారు తెలిపిరి.

రైతుబుణాల శాసనం అమలు

మదరాసు, ఫిబ్రవరి 24: 1950 డిసెంబరుతో అంతమైన త్రైమాసములో రు 2 లక్షల 38 వేల బుణ భారమును తగ్గించినట్లు ప్రభుత్వమువారు ప్రకటించిరి. నివేదిక కాలములో 773 కేసులను పరిష్కారముచేసి రు 5.93 లక్షల బుణమును రు 3.55 లక్షలకు తగ్గించిరి. ఇంకనూ విచారణ కావలసిన కేసులు 1050 వున్నవి.

ఈ చట్టము అమలులోనికి వచ్చినప్పటి నుండి ఇంతవరకు 2 లక్షల 15 వేల కేసులను పరిష్కరించి రు 10 కోట్ల 27 లక్షలు బుణమును రు 5 కోట్ల 24 లక్షలకు తగ్గించిరి.

నోటీసు

అనులాపురం డి॥ ముం॥ కోర్టులో

ఒ. పి. నం. 4/51

పిటిషనరు: అన్నాబత్తుల మాణిక్యం,

రెస్పాండెంట్లు: అన్నాబత్తుల వంకటరత్నం వగైరా.

లేటు అన్నాబత్తుల ప్రకాశంకు

పిటిషనరు వారకు అయిదట్ల యెంచిసదరు ప్రకాశం నిమిత్తం నెల్లూరి డిస్ట్రిక్టుకోర్టులో వున్న రు. 345 లకు సర్టిఫికెట్టు యిప్పించవలెనని దాఖలుచేసిన పిటిషను 2-3-51 వాయిదా అయివున్నది. ఆక్షేపణ వున్నయెడల పై కోర్టుకు హాజరు అయి చెప్పుకోవలెను.

అనులాపురం, 12-2-51. } కె. శేషశాయి, పిటిషనరు ప్లీడరు.

ఉద్యోగుల అవినీతి: ప్రజలసహకారం

(1-వ పేజీ తరువాయి)

పత్రములకు సమాధానం చెబుతూ గంటసేపు ఉపన్యసించారు. పండిత నెహ్రూగారు తమ ఉపన్యాసంలో ప్రభుత్వ విధానంలో ఎలాంటి లోపములున్నా గమనించినట్లే లేదో, ఉన్నట్లుండి మధ్యాహ్నం పోను బడ్జెటుకు సంబంధించిన నిశ్చయించుకొన్నారు. వంటనే, ప్రాణాపాయ కరప్రమాదయాత్రకు ప్రయాణమునకు తల పడినారు. ఆ ప్రయాణములకు కొన్ని నెలలు పట్టేనవి.

పనివత్తిడిలో ముందు సుభాషు బోసు భార్యవద్ద కెలవు తీసుకొనుము, భారతదేశమును బంధములనుండి విడిపించు మహాదాశయముతో తాను పట్టుచున్నట్లును, బహుశా మరి వెళ్లినకు రాలేనేమోననియు ఆమెతో చెప్పి, జెంగాలీలో వ్రాసిన ఒక ఉత్తరమును ఆమెచేతికిచ్చి, యుద్ధము ముగిసిపోయి, భారతదేశము బంధనముక్తి బడసిన తదనంతరము లేస యన్నగారికి చేర్చవలసినదిగా హెచ్చరించినాడట.

అటుపిమ్మట బోసు బర్మా, మలయాలలో మరల పాడుమూసి, ఐ. యన్. ఎ. వ్యవస్థను నెలకొల్పి, అవక్రమక్రమముతో దానిని కొనసాగించి, చివరకు తైవానులో విధి వశాత్తుగా విమాన ప్రమాదములో చనిపోయినాడు.

ఐ. ఎన్. ఏ. విచారణ

1945 లో ఢిల్లీ ఎఱ్ఱకోటలో జరిగిన ఐ. యన్. ఎ. విచారణల సందర్భమందు అవిస్పష్టముగా సుభాసు బోసు వివాహమును గురించిన గుసగుసలు వినిపించినవిగాని, దానిని ఋజువు పరచగల ఆధారములేవియు అప్పటికి లేకపోయినవి. కాని, అటుపిమ్మట ఐ. యన్. ఎ. లోని యూరోపీయ పక్షమునుండి కొందరు భారతీయులను భారతదేశమునకు తెచ్చినప్పుడు వారి మూలముగా ఇందును గురించిన నికరమైన వర్తమానము తెలిసినది.

ఐ. ఎన్. ఎ. సహాయ సంఘమునకు సర్దార్ పటేల్ అధ్యక్షుడుగా ఉండినారు. ఆ ఎఱ్ఱకోట విచారణ ముగిసినదో లేదో, వెంటనే ఆయన ఇండియా ప్రభుత్వ పుహోం శాఖ మంత్రిగా కూడ అయినాడు. ఇక నేమి ఈ వివాహవార్త యేమిటో యిదమిత్థముగా తెలుసుకోవలెననియు, అసలు సుభాసు వివాహ ప్రమాదములో విగతజీవుడవుట నిజమౌ కాదో కనిపెట్టవలెననియు అధికార, అనధికారవిచారణలకు వెంటనే దిగినాడు. రెండవ విషయమేమో రాజ్యాంగ పరిషత్సభలో ధ్రువపడి పోయినది.

1947 నాటికిగాని వివాహమును గురించిన నికరవర్తమానమును, రూఢిపాటును లభ్యము కాలేదు.

వియన్నాలో బోసుసతి ఉనికి

యూరోపు యాత్రనెళ్ళియుండిన ఒక భారతీయ వర్తకుడు వియన్నాలో సుభాసుభార్య యింటికి వెళ్ళి 2, 3 రోజులక్కడనే ఉండి, వారి యోగక్షేమములు విచారించుకొని వచ్చినాడు. ఆమె తన ముసలి తల్లితోపాటు నివసించుచున్నట్లును, వారు ఆస్ట్రియాలోని ఒక మధ్యతరగతి కుటుంబమునకు చెందినవారనియు, ఆచిన్నమ్మాయి అచ్చముగా సుభాసుబోసును పోలియున్నదనియు ఆ వర్తకుడు హోం మంత్రివర్గము వారికిని, గాంధీమహాత్మునికిని స్వదేశమునకు తిరినవచ్చిన వెంటనే విన్నవించుకొన్నాడు. నెహ్రూగారికి మాత్రము ఈ విశేషములు దరిమిలను తెలియవచ్చినవి.

పటేలుగారి ఆదరప్రోత్సాహములతో సుభాసుబోసు ప్రజా జీవితములోని కొన్ని ఘట్టములు ఫిలిముగా తీయబడి విడుదలయైన సంగతి అందరు ఎరిగినదే. సదరు ఫిలిము మూలముగా వచ్చిన ఆదాయములో కొంత భాగమును ఒకనిధిగా ఏర్పాటుచేసి, దానిని బోసుసతీసుతల జీవయాత్రకు వినియోగించు ఏర్పాట్లు జరుగుచున్నవి.

'ఇండియన్ న్యూస్‌క్రానికల్'నుండి.

మైసంపాడు కమ్యూనిస్టు దాడి కేసు

16 మందిపై చార్జిషీటు దాఖలు

ఒంగోలు, ఫిబ్రవరి 22: మైసంపాడు కమ్యూనిస్టు దాడికేసులో పోలీసువారు, 16 మందిమీద ఐ. పి. సి. 148, 149, 302 సెక్షన్ల క్రింద, స్థానిక సెషనరీ జడ్జి మేజస్ట్రేటువారి కోర్టులో కేసు దాఖలు చేసిరి. మాదాల నారాయణస్వామి, మద్దెల కేశవులు, నల్లూరి అంజయ్య అనువారలు పరారీలో నున్నందువల్ల పోలీసువారు వారిని కేసునుండి తొలగించునట్లు తెలియుచున్నది.

మిగతా 13 లో, గుంటివరపు నారాయణ, మాదాల సుబ్బనాయుడు, దయ్యాల హనుమయ్య అను వారలకు తప్ప, 10 మందికి గుంటూరు సెషన్సు జడ్జి జామీను యిచ్చినందున జనవరి 4 న వారిని విడుదలచేసిరి. నిన్నటి రోజు పోలీసువారు పై 10 మందిలో నల్గురిని అరెస్టుచేసిరి. పై 10 మందిని విడుదల చేయుటవలన సాక్ష్యము తిరిగిపోవునని, జామీను రద్దుకు కోరగా, సెషన్సు జడ్జిగారు జామీను రద్దుపరచినట్లు, అందువల్ల నిన్నటి అరెస్టులు జరిగినట్లు తెలియవచ్చింది. స్వ. వి.

ఎండకుదురులో కమ్యూనిస్టు అరెస్టు

బందరు, ఫిబ్రవరి 25: ఈ తాలూకా పమిడిముక్కెల్లపల్లి రామారావుగారు గతరాత్రి, పెదపాలెపాడు గ్రామంలో గడ్డి వామిలో దాగికొని దానిని మరి చివఅంబయ్య అను కమ్యూనిస్టును అరెస్టుచేసినట్లు యిక్కడికి వర్తమానం చేరింది. ఇతనిని స్టేషనుకొనుటకు చాలాకాలంగా ప్రయత్నం జరుగుతున్నదట. 1950 ఫిబ్రవరి 19 న యీ తాలూకా గాదె వారిపాడు గ్రామంపై జరిగిన రాత్రిదోపిడీ, హత్యతోనూ, యిలనికి సంబంధం ఉన్నట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

శ్రీ సి. ఆర్. రెడ్డి ప్రతిభా జీవితం

ప్రముఖుల సంతాపం

స్వగ్రామంలో అంత్యక్రియలు

చిత్తూరు, ఫిబ్రవరి 24: మద్రాసునుండి తీసుకొనిరాబడిన కొద్దిసేపటికి డా॥ సి. ఆర్. రెడ్డి మృతిదేహమునకు, యీ సాయంకాలం యింటర అంత్యక్రియలు జరిగినవి. రెడ్డిగారి మృతదేహము, వారి స్వగృహంపైన ఏర్పడ్డ ప్రభాసాకు చేరుకొనగానే ప్రజలు అపరిమితముగా వచ్చి కడసారిగా తమ నాయకుని దర్శనము చేసుకొని అంజలిఘటించారు. రెడ్డిగారియెడ గౌరవసూచకంగా మైసూరు ప్రభుత్వం ఫుష్పగుచ్ఛాన్ని పంపినది. మద్రాసు గవర్నర్, సైనిక కార్యదర్శి మేజర్ సి. యస్. రెడ్డి, స్థానిక శాసనసభ్యులు అంత్యక్రియల సందర్భంలో హాజరైనారు. కొంగా రెడ్డిపల్లె స్మశానవాటికలో అంత్యక్రియలు జరిగినవి.

రాజాజీ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: కేంద్రప్రభుత్వ హోంశాఖామంత్రి శ్రీ రాజాగోపాలాచారిగారు, సి. ఆర్. రెడ్డిగారి మరణమునకు సంతాపము తెలుపుచూ, ఆయన మృతివల్ల దక్షిణాదికంతకూ తీరనినష్టం వాటిల్లిందని అన్నారు.

"మన విషాదం నానాటికి పెరుగుతున్నది. ఆంగ్లులను గర్వకారణమైన అత్యద్భుతభారతీయ మేధావి, రాజకీయ జీవితంలో మేరుపర్వతంలాంటి వారు నురియొకరు అస్తమించారు. రెడ్డిగారి మృతివల్ల నాకు కలిగిన విషాదమును గురించి ప్రత్యేకముగా చెప్ప పనిలేదు. నాముఖ్య మిత్రులలో ఒకరిని కోల్పోయితిని."

విద్యారంగంలో రెడ్డిగారి కృషి అసదృశము

మైసూరు, ఫిబ్రవరి 21: మైసూరు విశ్వకళాపరిషత్తు ప్రో. ఛాన్సలర్ డా॥ సి.ఆర్. రెడ్డిగారి మృతికి సంతాపము తెలుపుచూ, మైసూరు ముఖ్యమంత్రి కె. సి. రెడ్డి యిలా ప్రకటించారు:-

"అనేక రంగాలలో, దేశానికి ఆయన చేసినసేవ అత్యుత్తమైనట్టిదే అయినా, విద్యారంగంలో, ఆయనకృషి విశిష్టమైనట్టిది. విశ్వకళాపరిషత్తును, విద్యావిధానమును సంస్కరించవలెనను సంకల్పంతో, యిచవలే మైసూరు ప్రభుత్వం, రెడ్డిగారి సేవాభాగ్యం పొందుతూ ఉన్నది. కాని, ఆయన కృషి పరిపూర్తి కాకముందే ఆయన గతించారు. రెడ్డిగారి మృతివల్ల భారతదేశం ఒకమహనీయుని కోల్పోయింది. నిష్కళంక దేశభక్తుడు, అద్భుత మేధావి, ఉత్తమ శ్రేణికెందిన రచయిత, సమర్థుడు; ప్రియపాత్రుడు, చతురవక్తృత్వనిధి మనల వీడిపోయెను. అలాంటి మహావ్యక్తిని మళ్ళీ మన మెప్పుడు చూడగలుగుదుము."

పరిశ్రమలమంత్రి విచారము

మైసూరు ప్రభుత్వ ఆర్థిక, పరిశ్రామిక శాఖామంత్రి హెచ్. సి. దాసప్పగారు రెడ్డిగారి మృతికి సంతాపం ప్రకటిస్తూ, తమ గురువుని కోల్పోయామని అన్నారు. "ఇటీవల మహారాజా కళాశాల శతవార్షికోత్సవాల సందర్భంలో, రెడ్డిగారు పూర్వం వలెనే సభలో అద్భుతంగా ప్రసంగించడం చూచాము. ఆయన శరీరం దుర్బలంగా ఉన్నమాట నిజమే కాని, మనస్సు మేధాశక్తి, పూర్వపు పటిమను యేమాత్రమూ కోల్పోలేదు. ఇంతలో మృత్యువాత పడెదరని మేమనుకోలేదు."

మద్రాసు గవర్నరు బాష్పాంజలి

"మదరాసు గవర్నరు భావనగర్ మహారాజాగారు సి. ఆర్. రెడ్డిగారి మరణమునకు సంతాప సందేశం పంపుతూ, "డా॥ సి. ఆర్. రెడ్డిగారి మరణవార్త విని నిర్వాంతపోయిరి. విద్యారంగంలో వారి కృషి చిరస్మరణీయము. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వారికెంతయు ఋణపడి వున్నది. రెడ్డిగారి మృతి, మన రాజకీయజీవితానికి అన్ని విధాలా నష్టంకల్గించింది" అని అన్నారు.

ప్రఖ్యాత విద్యావేత్త

బెంగుళూరు, ఫిబ్రవరి 24: రాష్ట్రకార్యమునిమీద ఇక్కడికి వచ్చిన మదరాసు విద్యామంత్రి ఇట్లు చెప్పిరి: "రెడ్డిగారి మరణవార్తవిని విస్తుపోయాను. వారి మరణమువల్ల దేశములో ఒక ప్రఖ్యాత విద్యావేత్త లోపమయ్యాడు. ద. భారతములో విద్యావ్యాప్తికి ఆయన చేసినకృషి అమూల్యము. ఆయన ఆత్మకు శాంతి చేకూరుగాత."

నగరభసలో శ్రద్ధాంజలి

మదరాసు, ఫిబ్రవరి 25: సౌత్ ఇండియన్ నేషనల్ అసోసియేషన్ వారు నిన్న సాయంత్రం మైలాపూర్‌లోని శివ దేవాలయములో సమావేశమై భారతమాత పుత్రరత్నములలో ఒకరైన డా॥ సి. ఆర్. రెడ్డిగారి మరణమునకు సంతాపించుచూ తీర్మానించిరి. సభకు శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ అధ్యక్షతవహించిరి.

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ డా॥ రెడ్డిగారి గురించి మాట్లాడుచు ఇట్లు చెప్పిరి. డా॥ రెడ్డి నేను చాలకాలమునుండి స్నేహితులము. సునిశితమైన విమర్శకుడైనంగున డా॥ రెడ్డి నిర్మాణాత్మకమైన సూచనలు చేయు రాజకీయ వేత్తలు క్రిందికి రాడు. ఇంగ్లీషు, తెలుగు సాహిత్యములలో అసమాన ప్రజ్ఞ గలవాడు. రాజకీయములు, పాలనా విషయములలో కూడ గొప్ప విమర్శకుడు, వ్యాఖ్యాతగ పేరుబడెను. శ్రీ రెడ్డిగారు రచించిన వాక్యములు నీతి వాక్యములను సంగ్రహించిన ఆంగ్ల సాహిత్యములో మచ్చుతునకలుగ వుండెనట. ఈ పాఠ్యాంశములు అనాథ్యులన్న డాక్టర్ అమితా అనురాధీమానులు చూపించెదరు. ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడగు డా॥ రెడ్డిగారు గొప్ప సేవచేసినవారని.

సభ్యులు మౌనముగనుండి సంతాప తీర్మానమును ఆమోదించిరి.

దురాక్రమణదారుల దుస్సాహస నిరోధం

ట్రూమన్ ఉద్ఘాటన

షికాగో, ఫిబ్రవరి 24: "కొరియాలో ఐక్యరాజ్యసమితి సాగిస్తున్న సైనిక కార్యకలాపాలు అయినేం, స్వతంత్ర రాజ్యాలు అత్యాక్రమణకు జరుగుతున్న సన్నాహాలు అయినేం, దురాక్రమణదారులను భయాందుస్సాహసాలకు మళ్లీ యిక్కడూ జరగనివ్వకుండా బుద్ధిచెప్పి హద్దులో వుంచగలమని ఆశిస్తున్నాను."

అని అధ్యక్షుడు ట్రూమన్ ఐక్యరాజ్యసమితి తాలూకు అమెరికా ఆసక్తిగల అధ్యక్షుడుగా ఈ వేళ ఒక సందేశం పంపుతూ వ్రాశారు.

"తనకూ, మరెందరికీ సైనికాధికారులు వచ్చినప్పుడు, ఇరుపక్షాలకు గౌరవహానిని లేకుండా వాటిని సామరస్యంగా పరిష్కరించడానికి సందుకు అమెరికా ఇప్పుడేకాదు ఎప్పుడూ సిద్ధమే. కాని ఏ రాజ్యం అయినా నిర్హేతుకంగా దురాక్రమణకు దిగితే, దానిని ప్రతిఘటించడానికి ఐక్యరాజ్యసమితి తక్షణమే సైబడి తీరుతుంది.

"వివిధ రాజ్యాలమధ్య వివాదములను శాంతియుతంగా పరిష్కరించడానికే ఐక్యరాజ్యసమితి అంటూ ఒకటి ఏర్పాటుచేయడం జరిగిందని రష్యా గ్రహించాలి. శాంతిరక్షణ కోసం ప్రపంచం అంతా ఐక్యరాజ్య సమితి మీదనే కొండంతే ఆశలు పెట్టుకొనివున్నది" తత్ఫలితంగా, నిరాశ, ఆర్తి యివే ప్రపంచంలోని అశాంతికి మూలకారణాలంటూ, వీటిని నిర్మూలించడానికి మనం శ్రద్ధగా కృషి సేయ్యాలని ట్రూమన్ హెచ్చరించాడు. మానవ హక్కులనూ, ప్రాథమిక స్వాతంత్ర్యాలనూ కాపాడడం కూడా ఐక్యరాజ్య సమితి నిర్వర్తించవలసిన ప్రధాన లక్ష్యాలలో ఒకటి అని, ఈ విషయంమీద కూడా మన దృష్టిని లగించడం అత్యావశ్యకమనీ అయన అన్నాడు.

విజయలక్ష్మి పండిట్ ప్రసంగం

క్లీవ్లాండ్, ఫిబ్రవరి 24: వాషింగ్టన్‌లోని భారతీయ రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ వేళ యిక్కడ డెమోక్రాటిక్ పార్టీ తాలూకు వార్షిక విందులో ఉపన్యసిస్తూ, ఇండియాకు ఆహారధాన్యాల సప్లయి విషయమై అధ్యక్షుడు ట్రూమన్ కాంగ్రెసుకు జారీచేసిన సందేశం యావన్మంది భారతీయుల హృదయాలను స్పృశించి కదలించివేసిందనీ, భారతీయులయెడ ఈ ఆపత్సమయంలో అమెరికా ప్రభుత్వమూ, ప్రజలూ చూపిన సానుభూతికి భారతదేశం చిరకాలం కృతజ్ఞతా ఋణగ్రస్తమై వుండగలదనీ అన్నారు.

బందరు భూములను సాగుకిందకు తెచ్చి, సాగు సౌకర్యాలను అదనంగా కల్పించి, భూమి అమరకపు విధానాన్ని సంస్కరించి, 1952 లోగా ఎలాగైనాసరే ఆహార స్వయం పోషకత్వాన్ని సాధించాలని భారత ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని చెబుతూ, ఆహార పంటలప్లానే భారత ప్రభుత్వం వ్యాపార పంటలు వేయిస్తామన్న ఆరోపణ నిరాధారం అని ఆమె సోదాహరణంగా ఋజువు చేసింది. తర్వాత అంతర్జాతీయశాంతి, కొరియా యుద్ధం ప్రస్తావన తెచ్చి, "ప్రపంచ శాంతిసంరక్షణే భారతదేశ విదేశాంగ విధానానికి పరమమైనక లక్ష్యం; వీరు వారు అనకుండా అందరితోను మేము సఖ్యంగా మెలగ కోరుతున్నాము; కాని సఖ్యత పేరుతో పరాధీనతకు లోబడడం మాత్రం భారతదేశానికి సుతరామూ గిట్టదు" అని స్పష్టంచేశారు.

"ఎదిరిపక్షం దుర్వాంధలను తృప్తిపరచి లాలించినటం అనేది భారత దేశ రాజకీయాధ్యక్షుల చరిత్రలో ఎక్కడా కాగడాపెట్టినా కనిపించదు. అంతరంగిక విషయాలలోనే ఇంత పట్టుదలచూపిన మేము అంతర్జాతీయ రాజకీయాలలో ఇలాంటి అపమార్గం అవలంబిస్తామనుకోడం కన్నా ఘోరమైన భ్రమ యింకోటేముంది? ఇలాంటి భ్రమ ఎవరు పడినా పడకపోయినా, మాతో సన్నిహిత పరిచయంవున్న మీరు మాత్రం పడడానికి వీలులేదు.

"అంతర్జాతీయ వ్యవహారాలు విషమానపడి వున్న ఈ సమయంలో చెకోస్లవాకియా ప్రభుత్వాన్ని దురాక్రమణదారుగాగర్హించడంవల్ల ఇంతేనా మేలు కలుగకపోగా పైపెచ్చు అపకారమే కలుగుతుంది. అందుకనే మేము ఆ తీర్మానాన్ని ప్రతిఘటించడం జరిగింది. అసలు ఈ దురాక్రమణదారు శత్రువులాంటి కొన్ని మాటలకు విపరీతమైన రాజకీయప్రభావం ఏదో వుంది. అంతర్జాతీయ రాజకీయాల్లో ఈ పదాల వ్యవహారాన్ని శాశ్వతంగా మట్టుపెడితే మంచిదని మా అభిప్రాయం."

బరోడా సంస్థాన విలీనీకరణ

పునః పరిశీలనకు కేంద్రప్రభుత్వ నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: బరోడా సంస్థాన విలీనీకరణపై ఇరవల స్థాపన జరిగిన సంస్థానాధిపతుల మండలితో చర్చించడానికి కాని, ఆ విషయం పునః పరిశీలించడానికి కాని కేంద్ర సంస్థానాల శాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ నిరాకరించినట్లు ఇక్కడి అధికారవర్గాలవారు చెబుతున్నారు.

బరోడా మహారాజు ఇరవల శ్రీ గోపాల స్వామి అయ్యంగారిని కలుసుకున్నట్లు వార్తలు వచ్చినవి. ఈ వార్తలవల్ల ఎట్టి అపోహలు కలుగకుండా చేసే నిమిత్తం అధికార వర్గాలవారు పై విధంగా ప్రకటించవలసి వచ్చింది.

బరోడా విషయంలో గత సంవత్సరం డిసెంబరునెలలో బరోడా మహారాజు చేసిన సంస్థానాలశాఖ పంపిన సమాధానమే భారత ప్రభుత్వ అంతిమనిర్ణయం.

రైల్వే ఛార్జీల హెచ్చింపు

పార్లమెంటరీ కాంగ్రెస్ వార్షికసభలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: రైల్వే బడ్జెట్‌పై చర్చించే నిమిత్తం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఈరోజు సమావేశమైన సందర్భంలో పార్టీ సభ్యులకు ఆగ్రహావేశం జరిగింది. కేంద్ర రైల్వేశాఖ మంత్రి, రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి, ఆర్థికశాఖ మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ కూడా సమావేశంలో హాజరైనారు.

రైల్వేల అవసరాలకే కాక, ప్రణాళికలను ప్రభుత్వానికి ఉన్న ఆధారాలను బలపరచడానికికూడా ప్రయాణపు ఛార్జీలు పెంచవలసి వచ్చినదని ప్రభుత్వం కాంగ్రెసు పార్లమెంటరీపార్టీకి నివేదించినదట. ఈ సమావేశములో బడ్జెట్‌పై నిర్మాణాలు తీసుకొనడం జరుగలేదు. తిరిగి సోమవారం చర్చలు కొనసాగిస్తారు.

తిరువాన్కూర్, కొచిన్ సభ్యుడు శ్రీ ఆర్. వేలాయుధన్ ఫిబ్రవరి 14 వ తేదీని పార్లమెంటులో చేసిన విమర్శకు ఆయనపై క్రమశిక్షణ చర్య తీసుకునే విషయాన్ని కూడా ఈ సమావేశంలో పరిశీలించినట్లు తెలుస్తున్నది.

వాణిజ్యమండలి ఆక్షేపణ

బొంబాయి, ఫిబ్రవరి 24: ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లో అన్నితరగతుల ప్రయాణపు ఛార్జీలు పెంచుతూ చేసిన ప్రతిపాదనలపట్ల "తీవ్రమైన అసంతృప్తి" ప్రకటిస్తూ, బొంబాయిలోని భారత వ్యాపారస్థుల మండలి కేంద్ర రైల్వేశాఖామంత్రి శ్రీ ఎన్. గోపాల స్వామి అయ్యంగారికి ఒక తంతివార్త పంపింది.

దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక వర్గాల వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా ఇట్టి ప్రతిపాదనలు చేయడం శోచనీయమని కూడా ఈ మండలి తెలియపరచింది.

తిరువాన్కూరు-కొచిన్ మంత్రివర్గం రాజీనామా

నారాయణపిళ్లైగారి ప్రకటన

త్రివేంద్రమ్, ఫిబ్రవరి 24: శ్రీ టి. కె. నారాయణపిళ్ళై నాయకత్వం క్రింద ఈన్నటి తిరువాన్కూరు-కొచిన్ సంస్థానాలసమాఖ్య మంత్రివర్గం నేటిసాయంకాలం రాజీనామా సమర్పించింది.

రాజప్రముఖునికి తమ రాజీనామా అందచేసినట్లు ప్రకటిస్తూ, ప్రముఖమంత్రి శ్రీ నారాయణపిళ్ళై పత్రికా విలేఖరులతో ఇలా చెప్పారు:- "కాంగ్రెసుపార్టీ ఎక్కువ బలం సంతరించుకుని, దేశానికి ఇతోధికమైన శక్తి సంపదలతో సేవచేయగలుగుతుందనే ఆశాభావంతో మేము రాజీనామానిచ్చాము. ప్రజలందరు కాంగ్రెసుకు తోడ్పడాలని నా అభ్యర్థన."

నేపాల్ కాంగ్రెసు నూతన కార్యనిర్వాహక వర్గం

ఖట్మాండు, ఫిబ్రవరి 24: నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాతృక ప్రసాద్ కోయిరాలా ఈ క్రింద సూచించిన వారిని నేపాల్ కాంగ్రెసు కొత్త కార్యనిర్వాహక వర్గంలో సభ్యులుగా నియమించారు. వారు సూర్యప్రసాద్ ఉపాధ్యాయ, మహేంద్ర విక్రమషా, కృష్ణప్రసాద్ ఉపాధ్యాయ, మహావీర్ పంషేర్ జంగ బహదూర్ రాణా, రుద్రప్రసాద్ గిరి, త్రిపుర్ నాథ్ సింగ్, కాశీనాథ్ గౌతమ్, విశ్వబంధుషా, దయాఫాన్ ఆర్యాన్షీ, విశ్వేశ్వర్ ప్రసాద్ కోయిరాలా, గణేశమన్ సింగ్, సువర్ణ పంషేర్ జంగ్ బహదూర్ రాణా, రామ్‌నారాయణ్ మిశ్రా, నారాన్ మునిరాయ్.

కాంగ్రెసు వాదులపై ప్రజలు చేసే ఫిర్యాదులు పరిశీలించడానికి ఒక పరిశీలక సంఘం కూడా నియమించడమైనది.

టెండర్లు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

యూనివర్సిటి కాంపస్‌లో శిబ్బంది నివాసములకు శిరిపురం వసాయుల సిమెంటు లెట్రీనులు కట్టుటకు నీలువేసిన టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటి రిజిస్ట్రారుగారిచే 1951 మార్చి 19-వ తేది సోమవారము పగలు 12 గం. ల వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 4/-లు చెల్లించి దరఖాస్తు మీద ఆంధ్ర యూనివర్సిటి రిజిస్ట్రారుగారి నుండి పొందివచ్చును.

డిప్యూటి రిజిస్ట్రారు,

ఉచితంగా బంగారం

మా అమెరికన్ న్యూ గోల్డును ప్రచారంలోనికి తెచ్చుటకై మేము వజ్రముల మాదిరి నుండబడిన నాలుగు గాజులు, సరికొత్త సమూనా మెడ గొలుసు ఒకటి, ఒక జత లోలకులు, దొంతాయి పాటువరోవున్న రెండు పుంగరములు, నాయగు తులముల న్యూ గోల్డు వున్నటువంటి ఒక పెట్టెను ఉచితముగా యిస్తున్నాము.

ఈ వస్తువులు కేవలము ఉచితముగ యివ్వబడును. ఉచితముగా యిచ్చు పై తెల్పిన సొంతపెట్టెలు మేడే ప్రయోజకత్వ పరచి ఒకటో మంచి అవకాశము చేయజారి పోవును.

Imperial Corporation (A. P. M.)
Halka No. 22 Amritsar.

టెండరు నోటీసు

మునగాలు- హైదరాబాదు డిపార్టుమెంటు

పనిపేరు:- వంతెనలు, జమ్ములమడుగు రోడ్డు

పైపు 10/4 నుండి 11/2 వరకు

పేన్నానదికి కాజువే కట్టుట:-

స్టీలు పేయబడిన టెండర్లు కడప హైదరాబాదు డివిజనల్ యింజనీరు గారి చే పైన కనుపరచిన పన

యు. పి. బడ్జెటు

25 లక్షల రూపాయలు లోటు

లఖ్నో, ఫిబ్రవరి 24: ఉత్తర ప్రదేశ్ ఆర్థికశాఖమంత్రి నేడు రాష్ట్రీయ ఎసెంబ్లీలో 1951-52 సంవత్సరపు బడ్జెటును ప్రవేశపెట్టారు. ఈ బడ్జెటు ననుసరించి ఆదాయము 6,126 లక్షల రూపాయలు, ఖర్చు 6,151 రూపాయలు లోటు 25 లక్షల రూపాయలు, పెట్టుబడి ఖర్చుకై బడ్జెటులో 1,679 లక్షల రూపాయల యేర్పాటుకలదు.

ప్రకటన

దిందుమూలముగా తెలియజేయున

దేమనగా, 1951-52 వ సంవత్సరమునకు ఈ క్రింద నుదహరించిన పనులకు టెండర్ల సీల్డు కవర్లలో 12-3-1951 తేదీని మధ్యాహ్నము గం 2-0 లవరకు ఏలూరు, పడమర గోదావరి జిల్లా బోర్డు ఆఫీసులో తీసికొనబడును.

(1) జిల్లాబోర్డుకు స్టేషనరీ సామానులను సప్లయిచేయుట.

(2) జిల్లాబోర్డుకు అచ్చుపనిచేయుట.

వివరములకు ఏలూరు పడమటి గోదావరి జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారికి దరఖాస్తు చేసికొనవలెను. టెండరుఫారం ఖరీదు రు 4 లు.

(సం.) యం. సీతారామదాసు.
ప్రెసిడెంటు.

న గో. జిల్లాబోర్డుఆఫీసు, ఏలూరు 20-2-51

టెండరు నోటీసు

ఎం అండ్ ఎస్. ఎం. ఎస్. ఐ. రైల్వేల గ్రెయినుషాపులకు సరకుల సప్లయి నిమిత్తము టెండర్లు

గ్రెయినుషాపులకు దిగువ సరుకులు సప్లయిచేయుటకు, ఒక్కొక్క రైల్వేకు ఒక్కొక్క సరుకుకు విడివిడిగా టెండర్లు, చేర్మన్, జాయింట్ పర్చేజింగు బోర్డు, సదరన్ గ్రూప్ C/o సూపరింటెండెంటు (G S.) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, పార్కుటౌన్, మద్రాసువారిచే 20-3-51 తేది మధ్యాహ్నము 3 గంటలవరకు తీసుకొనబడును.

2 ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు కావలసిన సరుకులు:

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) శనగపప్పు
(4) నువ్వులనూనె
(5) కర్రీ ఆయిల్
(6) వుప్పు

3 ఎస్. ఐ. రైల్వే గ్రెయిన్ షాపులకు కావలసిన సరుకులు:

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) శనగపప్పు
(4) నువ్వులనూనె
(5) కొబ్బరినూనె
(6) వుప్పు

4 టెండర్లు పెట్టదలచినవారు తమ టెండర్లను నిర్ణీత ఫారములో పంపవలెను. ఫారము రూ రీదు క్రింద (ఒక్కొక్క రైల్వేకు ఒక్కొక్క సరుకుకు) రు 1 వంతున మద్రాసు పార్కుటౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పి-మాస్టరు అండ్ కాషియర్‌కు వెళ్లించి, సరుకు సంతకముదారు ఆఫీసునుండి షెడ్యూలు, స్పెసిఫికేషనుతోసహా టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

నోటు:-ఎం. అండ్ ఎస్. ఎం; ఎస్. ఐ; బి. ఎన్. రైల్వేల ప్రాతినిధ్యముగా జాయింటు పర్చేజింగ్ బోర్డువారి తరఫున ఈ టెండరు, సూపరింటెండెంటు(G. S.) ఎం. అండ్ ఎస్. ఎం; రైల్వేవారి చేకోరబడుచున్నది. ఏ టెండరైనను అంగీకరించబడిన తరువాత, గెలుపొందిన టెండరుదారు, ఆయా రైల్వేకు సంబంధించిన ఆఫీసరు ఇన్‌చార్జి (జి. ఎస్.)గారితో కంట్రాక్టు వ్రాసుకొనవలసియున్నదను విషయము టెండరుదారులు స్పష్టముగా తెలిసికొనవలెను.

చేర్మన్,
జాయింట్ పర్చేజింగ్ బోర్డు,
(ఎం. & ఎస్. ఎం; ఎస్. ఐ; బి. ఎన్. రైల్వేలు) జనరల్ మేనేజరు ఆఫీసు,
(జి. ఎస్.) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే,
పార్కుటౌన్, మద్రాసు. 23-2-51.



నూతనచికిత్సావిధానములతో ఆయుర్వేద వైద్యాభివృద్ధికి కృషి జరగాలి

అఖిల హైదరాబాద్ ఆయుర్వేద వైద్య సమ్మేళనం: ములుగు విశ్వేశ్వరశాస్త్రిగారి అధ్యక్షోపన్యాసం

హైదరాబాద్, ఫిబ్రవరి 25: "నూతనచికిత్సా విధానములను, ఔషధములను, ఆయుర్వేదమునం దమలుపరచుటకు, తనుతీరు కృషిచేయవలెను. ఆధునిక వైద్యశాస్త్ర తత్వముల నామూలాగ్రముగ గ్రహించి, వాటిని త్రిదోష, పంచభూత సిద్ధాంతముల ద్వారా ఆయుర్వేదమున సమన్వయపరచి, ఆయుర్వేద వైద్యశాస్త్రము సమగ్రము చేయవలెను" అని నేడిక్కడ జరిగిన అఖిల హైదరాబాద్ ఆయుర్వేద వైద్య సమ్మేళనమునకు అధ్యక్షతవహించిన, శ్రీ ములుగు విశ్వేశ్వరశాస్త్రిగారు తమ అధ్యక్ష ప్రసంగంలో ఉద్ఘాటించిరి.

ఆయుర్వేదశాస్త్రము స్వస్థవృత్తము (ఆరోగ్యశాస్త్రము)నందెక్కువ శ్రద్ధవహించి నందువలనే నేడు ప్రజలు ఘోరములగు వింత వ్యాధులు పూర్వము కన్నట్టుటలేదనియు, అందుచే రోగనివారణ ఔషధముగా, ఆయుర్వేద మెంతో దోహద మిచ్చుననిగూడా వారు చెప్పిరి.

సమావేశ ప్రారంభమున సర్దార్ వల్లభాయ్ పటేల్ మృతికి సికింద్రాబాద్ ఉన్నత ఆయుర్వేదవైద్యులు యస్.పి.మార్కండేయ శాస్త్రిగారి మృతికి అధ్యక్షులు సంతాపము తెలిపిరి. సమావేశ స్థలమగు, హైదరాబాద్ సంస్థానముయొక్క సాంస్కృతిక, వైజ్ఞానిక ఔన్నత్యమును ముచ్చటించి, దేశీయ వైద్యము ఏ విధముగా ప్రజానీకమునకు సులభసాధ్యముగ అందుబాటులో నుండి తోడ్పడుచున్నదీ తెలియపరచి, యీలాంటి వైద్య సమ్మేళనములు జరుగుట యెంతయో అవసరమనిరి. ఆయుర్వేద ప్రాశస్త్యమును గురించి శాస్త్రిగారు తమ ప్రసంగములో యిట్లు తెలిపిరి.

"ఆయుర్వేదము, ఒక్క విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతముల సంపుటమేగాక తర్కమీమాంసాది శాస్త్రముల సారాంశముల క్రోడీకరణతో గూడిన ఉత్తమ విజ్ఞాన శాస్త్రము. శస్త్ర చికిత్సయందు కూడా ఆరితేరినదని చెప్పుటకు, ఎన్నో సంవత్సరముల క్రితము రచింపబడిన ఆయుర్వేద గ్రంథములు నిదర్శనములు. ఇటువంటి ఉన్నత వైద్యము శాస్త్రయుక్తమేనా అని సందేహించుట హాస్యాస్పదము. ఆయుర్వేద శాస్త్రమును రోగముల ననుసరించి ఎనిమిది కాండములుగా విభజించియున్నారు.

శల్య; శాలక్య; కాయ; భూతవైద్య; కౌమార; అగదతంత్ర; రసాయన; వాజీకరణములు: రోగ చికిత్సలు స్నేహ; స్వేద; వమన; విరేచన; వస్తికర్మ; రక్త మోక్షణ; నస్య; అశ్చ్యోతన; శస్త్ర కర్మాది భేదములతో విభజింపబడి యున్నవి.

రోగ నివారణకు ఆరోగ్యాభివృద్ధికి వాతపిత్త కఫములను త్రిదోషములు ముఖ్యములు. శరీర కృత్యములు వాతముపై నాధారపడి యుండును. పిత్తము పరిణామ విశేషములకు, కఫము శరీర పోషణకు ఉపయోగపడును. దుస్సాధ్యమగు వ్యాధులను గుర్తించుట కనువగు, నాడీ పరీక్షను గురించి ఆయుర్వేదము నందే యెక్కువ వివరింపబడి యున్నది. ఈ నాటి వాక్సినేషన్ మొదలగు రోగనివారణ సాధనములు గూడా ఆయుర్వేదమునకు కొత్త బికావు. అయినా, యీ వైద్యశాస్త్రాభివృద్ధి కింకా పరిశోధన జరుగవలసి ఉన్నది. ఇది సకలపరికరములగల వైద్యశాలలలోనే జరుగును. పరిశోధన సలుపువారి, యితర వృత్తులందు దృష్టి మరలకుండునట్లు కేవలము పరిశోధన పరమావధిగా భావించుటకు వీలుగా వారికి ఆర్థిక సహాయమొసంగుట అవసరము. గ్రంథపరిశోధన ఆయుర్వేద మూలసూత్రములు, పంచభూత త్రిదోషసిద్ధాంతములు, రస, గుణ, వీర్య విపాకప్రభావములు, రోగనిదాన చికిత్స, ఆహారము, మనస్తత్వశాస్త్రము, ఔషధములు వీటిలో పరిశోధన జరుగవలసి ఉన్నది."

ఈ సందర్భములో, మద్రాసు ఆయుర్వేద వైద్యపరిశోధనాలయములో, రాస్న, కంటకారి, ఖదిరము మొదలగు ఔషధముల ఉపయోగము గురించి, ఆమవాతము, పాండుకాస, కుష్టము మొదలగు వ్యాధివిశేషముల గురించి పరిశోధన జరుగుచున్నట్లు తెలిపిరి. రుగ్వినిశ్చయము అను గ్రంథము నూతన పద్ధతులపై రోగపరీక్ష విధానములతో రోగనివారణ మార్గములతో రచింపబడుచున్నదని వల్లడించి ఎక్సిరే, మైక్రోస్కోపు, మొదలగు నవీన ఉపకరణముల ఉపయోగమును, వాటి అవసరానవసర విషయములను గుర్తించుటకు తగు సామర్థ్యమును ఆయుర్వేదవైద్యులు పెంపొందించుకోవలెననిరి.

శాస్త్రిగారు తమ ప్రసంగమును ముగించుచూ, భారతదేశములో నూటికి 90 మంది ప్రజలు గ్రామసీమలలో నివసించువారని, ఆయుర్వేదవైద్యులు యితోధిక శ్రద్ధాసక్తులతో, పల్లె ప్రజానీకమునకు వైద్య సహాయము చేకూర్చుచూ ప్రజాసేవయే పరమావధిగా పెట్టుకోవలెనని విజ్ఞప్తి చేసిరి."

హైదరాబాదు వార్తలు

1953 ఫసలీనాటి ఇండ్ల అద్దెకంట్రోలు ఉత్తరువు, జరీదాలో ప్రకటన అయిన తేదీ నుండి, గుల్బర్గా జిల్లాలోని షోలాపూరు సట్టణం మునిసిపల్ వార్డులకు విస్తరింపజేయబడింది.

* * * *

యం. నరసింగరావు, బొమ్మకంటి సత్యనారాయణ, పుల్లారెడ్డి, వెంకటరెడ్డి గార్లు సంటరా కార్మికమంత్రి వి. వి. రాజుగారు గతవారం గద్వాల్ తాలూకాలోని కొన్ని గ్రామాల పర్యటనచేసి వచ్చారు. మంత్రిగారు ఊరూరా సభలజరిపి, సహకార సంఘాలు స్థాపించుకొమ్మని, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణమైన కుటీర పరిశ్రమలు సాగించ వలసిందనీ గ్రామస్థులనుద్బోధిస్తూ వచ్చారు. మహబూబ్ నగరులో గుమస్తా సంఘపు ఉత్సవాలకు మంత్రిగారు అధ్యక్షతవహించారు. గుమస్తాలందరూ ఏకంగా మెలగవలెననీ, ఉపయోగకరమైన పనిచేయ వలెననీ వారిని కోరారు. దుకాణాలూ, సంస్థలబిల్లు త్వరలోనే చట్టరూపం దాలుస్తుందని చెప్పారు.

* * * *

కొన్నారులోని జాగీరు మాధ్యమిక (బాలుర) పాఠశాలయున్ను, రాయచూరు జిల్లా కొప్పల్‌లోని జాగీరు మాధ్యమిక (బాలికల) పాఠశాలయున్ను ప్రభుత్వ పాఠశాలలుగా పునర్వ్యవస్థ చేయబడినవి.

* * * *

అధికాహారోత్పత్తి ప్రణాళికక్రింద నీటిని తోడే యంత్రసామగ్రి పంపిణీకి ఒక పథకం వేయబడింది. ఆయిల్ ఇంజన్లూ పంపులూ కొనదలచేవారికి తకావి అప్పులు ఇవ్వడానికి ప్రభుత్వంవారు ఏర్పాట్లుచేశారు. ఆ అప్పు పుచ్చే విధానాలేమిటో వ్యవసాయ శాఖవారిని అడిగితే చెప్పుతారు. ఈ అప్పు సులభమైన కంతుల చొప్పున శక్తి సామర్థ్యాలనుబట్టి నెమ్మది నెమ్మదిగా తీర్చుకోవచ్చు.

హైదరాబాదు మాజీ మంత్రులపై కేసు

నాకేసు నేనే వాదించుకొంటానని రజ్వీ

సికిందరాబాదు, ఫిబ్రవరి 24: హైదరాబాదు మాజీ మంత్రులపై కేసును గురించిన సేటి విచారణలో నాకేసు నేనే వాదించుకొంటానని కాశిం రజ్వీ కోర్టువారికి విన్నవించుకొన్నాడు.

ముద్దాయిలలో ఏడుగురి తరఫున బి. జె. యం. మకెన్నా హాజరై, విచారణ సమయంలో నియమ నిర్బంధాలు లేకుండా ప్రజలందరినీ కోర్టులోనికి రానివ్వవలెననీ, ముఖ్యమంత్రి అడేశించినట్లుగా క్రిమిల్లేరీలోకాక హైదరాబాదు నగరంలో విచారణ జరపవలెననీ కోరాడు.

కోర్టులో స్థలవసతి చాలా తక్కువని, అంతేకాక భద్రతా దృష్టితోకూడా ప్రవేశాన్ని తాము పరిమితం చేయవలసి వచ్చిందనీ ప్రత్యేక న్యాయమూర్తి తెలిపాడు. ఈ విషయంలో కోర్టువారికి నిరాక్షేపణీయమైన విచక్షణాధికారం కలదని విశదం చేశాడు. అంతేగా అవసరమైనవారు అర్జీ పెట్టుకుంటే ప్యాసులిస్తారని చెప్పాడు.

వ్యవహార నిర్వహణ సౌకర్యాన్ని బట్టి ట్రిబ్యూనల్లేరీని ఎన్నుకోవడమైందని వివరిస్తూ, అదికేవలమూ ముఖ్యమంత్రిని తృప్తి పరచడానికే జరిగిందన్న సూచనమాత్రం ఏమాత్రమూ సబబుగాదని అడ్వొకేట్ జనరల్ ప్రతిఘటించాడు. అందుమీదట, ముఖ్యమంత్రి ఉత్తరువు ఎంతమాత్రమూ చేసబుద్ధి కాదని న్యాయమూర్తి విస్పష్టం చేసివేశాడు.

నిందితులపై మోపబడిన నేరాలేమిటో, వారు చేసినవారని చెప్పబడుతూవున్న క్రిమినల్ కుట్రలూ, దుండగాలూ ఏమిటో ఆ వివరాలూ, విశేషాలు తెలుప వలసిందిగా మకెన్నా ఒక అర్జీ దాఖలు చేసుకొన్నాడు.

ఆ వివరాలన్నీ రెండు వారాల్లోపల లభ్యపరుస్తామని అడ్వొకేట్ జనరల్ వాగ్దానం చేశాడు.

ఫజల్ నవాజ్ జంగ్, అబ్దుల్ రహీం, మజ్దూం అలీఖాన్ గార్లుపెట్టుకొన్న జామీను దరఖాస్తులను అడ్వొకేట్ జనరల్ ఆక్షేపించాడు.

కోర్టువారు మళ్లీ మంగళ వారంనాడు సమావేశమవుతారు. ఈ జామీన్ దరఖాస్తులను గురించిన వాదనలు అప్పుడు జరుగుతాయి.

సూర్యాపేట తాలూకాలో కమ్యూనిష్టు సంచలనం

కాసర్లపాడులో ఒక హత్య

సూర్యాపేట, ఫిబ్రవరి 22: గత రాత్రి ఈ తాలూకాకు చెందిన కాసర్లపహాడ్ గ్రామంలో సాయుధకమ్యూనిష్టులు యూగయ్యఅనే వ్యక్తిని గొడ్డలితో నరికి చంపినట్లుగా నేడు తెలియవచ్చినది.

ఈ హత్యా విధానాల పరికీలనకు, సమగ్ర విషయ సేకరణకు, స్థానిక డి-సై-యస్-పి. రంగారావు, తహశీల్‌దార్ శ్రీ ముత్తుకృష్ణయ్య, శ్రీ అమృతరెడ్డిగార్లు. ఆప్రాంతం వెళ్లారు.

సూర్యాపేట తాలూకాలో కొంత కాలం నుండి, కమ్యూనిష్టు దౌర్జన్యాలు లేకుండెను. సంచలనం మళ్లీ ప్రారంభమవడంతో ప్రజలు ఆందోళనపడుతున్నారు. (స్వ. వి.)

అగ్ని ప్రమాదం

హుజూరు నగర్ తాలూకాకు చెందిన కోదాడు శివారు వెంకట్రామపురంలో యిటీవల హరిజనుల ఇండ్లలో ప్రమాదవశాత్తు నిప్పు పడి ముప్పది ఇండ్లు కాలిపోయినట్లు తెలియవచ్చినది.

స్థానిక డిప్యూటి కలక్టరు శ్రీ వెంకటరత్నంనాయుడుగారు గ్రామం వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసుకొని వారలకు, ఇంటికి. 2 తాటిచెట్లు, 400 తాటియాకులు, రు. 10/- లు నగదు ఇచ్చినట్లుగా తెల్పారు.

పల్నాడు తాలూకాలో పరిశ్రమల అభివృద్ధి

గురజాల, ఫిబ్రవరి 17: నిన్నటిదినమున బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో పలనాటి పారిశ్రామిక సంఘ నిర్వాహకులు పెనుమాక అమరేశ్వరరావుగారు పలనాడు సీమలో గల సమాజం పత్తినిగూర్చి ప్రసంగించిరి. మీనుగ్రాని వినియోగావకాశముల నన్వేషించిన పలనాటి పారిశ్రామికసంఘ మేర్పడి ఒక గ్లాసుకార్మాగారము స్థాపింప యత్నించు చున్నదనిరి. ఏప్రిల్ మొదటివారములో పెదనూరాళ్ళలో పలనాటి పారిశ్రామికమహోత్సవ, పారిశ్రామిక ప్రదర్శనములు వీటితోబాటు గురజాలలో ఆంధ్రసాహిత్య పరిషత్తు 35 వ సమావేశము, నాటక కళాభిమానులసభ, ఆంధ్ర సంగీతపరిషత్తు 21 వ సమావేశము జరుపనిశ్చయించినట్లు ప్రకటించిరి.

అధ్యక్షుడు ఉపన్యసించుచూ పల్నాడులో పారిశ్రామికాభివృద్ధులకు అవకాశములను ఇటీవల గుంటూరునువచ్చిన కేంద్రపరిశ్రమశాఖ మంత్రి హరికృష్ణ మెహతాబ్‌గారికి విన్నవించినామనియు, ఎప్రిల్‌లో పీడుగురాళ్ళలో జరగనున్న పారిశ్రామిక ప్రదర్శనమును ప్రారంభింప వారంగీకరించియున్నారని తెలిపిరి.

ఇచట నూతనముగా నిర్మితమగుచున్న సినిమాహాలుకు బ్రహ్మానందరెడ్డిగారు శంఖుస్థాపన గావించిరి. నాటిసభకు బొజ్జా అదినారాయణ, పుల్లి వెంకటరామయ్య, నూరికుచ్చి ఆంజనేయశాస్త్రి, నంద్యాల ఆంజనేయరెడ్డి ప్రభృతులు హాజరైరి.

పొద్దుటూరుకు హైకోర్టు న్యాయమూర్తి రాక

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 22: మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పి. వి. బాలకృష్ణ అయ్యరుగారు నిన్న మధ్యాహ్నం కడప నుండి యిచ్చటకు వచ్చిరి. ఇచ్చట మూడు కోర్టులు, సబ్‌జైలు తనిఖీ చేసిన తరువాత స్థానిక న్యాయవాద సంఘం యేర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొనిరి. న్యాయవాద సంఘాధ్యక్షులు మి. కొండారెడ్డిగారు అతిథికి స్వాగత మిచ్చి, వారిని న్యాయవాద సంఘసభ్యులకు ఎరుక పరచిరి. న్యాయవాదసంఘ మాజీ సభ్యులు వి. వసంతరావు, సి. సుందరాచార్లు, ఎ. పరమేశ్వర రావు, జి. వెంకట్రామయ్య. శ్రీనివాసరావు జె. శ్రీనివాసాచార్యులు గార్లు ఒకనివేదికను సమర్పించిరి. శ్రీ కొండారెడ్డిగారు వివరించేరు. 15 ఆగస్టు 1950 నుండి యీ జిల్లాలో పరిపాలన న్యాయశాఖలను వేరుచేసి న్యాయశాఖను అమలు జరపటంలో న్యాయవాద సంఘము ప్రకటించిన అభిప్రాయములను గూర్చి ప్రభుత్వము ఆలోచించ వలెనని కొండారెడ్డిగారు పలికిరి.

ప్రస్తుతం అమలులో నున్న "స్థానికంగా ప్రొద్దుటూరులోనే క్రిమినలు, సివిలు కేసులు" ఒకటి తరువాత మరొకటి సివిల్ దావాలు చాలా తక్కువగానున్న ఈ జిల్లాలో సివిల్, క్రిమినల్ కేసుల విచారణలకు మునసబు మేజిస్ట్రేటులకు అధికార మిచ్చిన, ప్రజలకు, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు కూడా లాభదాయకము కాగలదనిరి. ఈ కార్యక్రమమును అమలు పరుచు విధానములను గూర్చి గౌ॥ బాలకృష్ణయ్యరుగారు న్యాయవాదులతో ఇష్టాగోష్ఠిగా చర్చించిరి. ప్రొద్దుటూరులో అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సంఖ్య రెండునుంచి మూడుకు పెంచమని డి. కృష్ణారావుగారు సలహా నిచ్చిరి. రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు అజమాయిషీలో వున్న ప్రాంతములో నేర్పడగల ఇండ్ల అద్దెల చట్ట ఉల్లంఘనల నేరములు, అప్పీళ్ల విచారణ మునసబుల చేతనే జరిపింపవచ్చునని కె. రామయ్యశెట్టిగారు సూచన చేసిరి. న్యాయమూర్తిగారు తగు సమాధానము లిచ్చిరి. డి. కృష్ణారావుగారి వందనములతో సభ ముగిసినది. (స్వ. వి.)

గొల్లప్రోలు ఫిర్కా రైతు సభ

ఈఫిర్కా రైతుసభ, యీ నెల 11 తేదీ యిచ్చట, కొప్పల రాజలింగేశ్వర రావు గారి అధ్యక్షతన జరిగినది. సుమారు 500 మంది రైతులు సభకు వచ్చారు. ఫిర్కా రైతు సంఘ కార్యవర్గమునకు యీ దిగువ వారు ఎన్నికైనారు. (అధ్యక్షుడు) మొగిలి సూర్యారావుగారు (కార్యదర్శి) పలివేల తాతబ్బాయి. (సభ్యులు) వడ్డి సూర్యారావు, బాసు పిర్రాజు అయిముళ్ల సూర్యారావు, పాల పర్తి చలమయ్య, అడపా పెదపిర్రాజు, పెనుమళ్ళ నారాయణరెడ్డి, మారిశెట్టి వెంకటరాయుడు, బొజ్జా వెంకటరాజు, నడింపల్లి సత్యనారాయణ, కొయ్య పాపారావు, ఓరుగంటి అప్పలస్వామిగారలు.

కిర్లంపూడి, వీరవరముల వద్ద ఏటేరు పై శాశ్వత ఆనకట్ట వలదనీ, గొల్లప్రోలు వద్ద కొండకాలవపై పైఫన్ సిస్టం వంటనే నిర్మించాలని 700 ఎకరాలకు నీరు త్వరగా పారుటకుగానుయింధుకుసంబంధించిన కాలువలను వెంటనే త్రవ్వించుట, పెద్దాపురం పొలాలకు అదనంగా నీరు సప్లయి అవుటకు, అవసరమైన కాలువలను, త్రవ్వించుటకు, కొత్త కాలువనుంచి, ఒకపిల్ల కాలువను తవ్వించుటకున్ను, యేర్పాట్లుచేయాలని తూ. గోదావరి జిల్లా కలెక్టరును కోరుచూ సభలో తీర్మానములు చేయబడినవి.

అగ్ని ప్రమాదం

విజయనగరం సమీపంలోఉన్న కోటగండ్రేడుగ్రామంలో యీ 17 న అగ్ని ప్రమాదం సభవించి, సుమారు 125 చేనేతపని వారల ఇళ్లూ, 100 ఇతరుల ఇళ్లు పరుసరామ ప్రీతి అయాయి. జిల్లా చేనేత కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ పుత్సల సూర్యారావుగారు వీరికి తనుసహాయాన్ని సమకూర్చడానికి కృషిచేస్తున్నారు.

కాకినాడ హిందీ ప్రేమిమండలి వార్షికోత్సవము ఈ 28 న లక్ష్మీరాజు సుబ్బారావుగారి అధ్యక్షతనుజరుగును. ఇదే సందర్భమున పి.ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ పి.భద్రయ్యగారు హిందీ గ్రంథాలయమును ప్రారంభించెదరు.

వరంగల్ జిల్లాకలెక్టరు పళనియప్పన్‌గారు ఈ 15 న నీలకుర్తిలో పాఠశాలస్థానమునకు శంఖుస్థాపన గావించిరి.

మంగళగిరిలో విద్యుద్దీప సౌకర్యములు

పంచాయతీ బోర్డు నిర్ణయం

మంగళగిరి, ఫిబ్రవరి 21: స్థానిక పంచాయతీబోర్డు సర్వసభ్య సమావేశము నిన్న పంచాయతీబోర్డు భవనములో శ్రీకాళంగి వంకటరత్నంగారి అధ్యక్షతను జరిగినది. బజారులలో 37 విద్యుద్దీపములు వామనుమంతుని మిద్దెవద్ద, మఠీదువం తెనవద్ద, బస్సుస్టాండు, పెదవడ్లపూడి రోడ్డుచివర, పెద్దకోనేటి వద్ద, పెద్దకుర్రతోపరు దీపములు వేయుటకు; క్రొత్తగా 200 విధ ఎలెక్ట్రిక్ లైట్లు వేయుటకు; పెద్దబజారులోకల్ ఫండు సత్రం వీధి, మఠీదు పెద్దపూడిరోడ్డు, సిమెంటు కాంక్రీటు రోడ్డువేసి అయ్యేఖర్చు ప్రభుత్వం నుండి సగం అప్పుగాను సగం గ్రాంటుగాను కోరుటకు బోర్డువారు తీర్మానించిరి. రెండు నాలుగు అణాల యిండ్లపన్నులు తీసివేయుటకును, ప్రతి శుక్రవారం పసువుల, మేకల, వగైరా వధశాలలు మాంసము, చేపల మార్కెట్టు మూసివేయుటకు నిర్ణయించిరి. పాతమంగళగిరి పార్కులో రేడియో గది కట్టించుటకు, పంచాయతీబోర్డు పాకీపనివారికి కాలని కట్టించుటకు మంగళగిరిలో నీటి సప్లయి స్కీములక్రింద రు 5000/-లు వెచ్చించుటకు తీర్మానించిరి. కేంద్ర ప్రభుత్వ తంతి తపాలాశాఖ ఉపమంత్రి ఖుర్షీద్ లాల్ మరణమునకు సంతాపము ప్రకటింప బడెను.

పేరాలచౌకునుంచి జాతీయనాయకుల విగ్రహాల తొలగింపు

చీరాల, ఫిబ్రవరి 22: పేరాలలో నిర్మింపబడిన మహాత్మాగాంధీ, కస్తూరిబాయి, బాలగంగాధర తిలక్ సుభాసు చంద్రబోసుగార్ల విగ్రహములు, ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారము స్థానిక మునిసిపలు కమీషనరు షేకు షరీఫుగారు రోడ్డుమీద నుండి తీసివేసి, పార్కులో పెట్టించిరి.

కాంగ్రెసు వర్కరు, తాటికొండ లక్ష్మీకాంతముగారు ఈవిగ్రహములను కట్టించి, పేరాల చౌకులో స్థాపనచేయించిరి. లైసెన్సు లేని ఆక్రమణలనియు, అవి అక్కడినుండి తీసివేయవలెనని మునిసిపలు కమీషనరుగారు కోరగా లక్ష్మీకాంతముగారు ప్రభుత్వము వారికి విన్నవించుకొనిరి. కాని ఆవిగ్రహములు రహదారి కాకపోకలకు యిబ్బంది కరమనియు, అందువల్ల తీసివేయవలెనని ఉత్తరువు యిచ్చిరి. అందుమీదట మునిసిపలు కౌన్సిలువారు పునరాలోచించమని రెండు మార్లు కోరిరిగాని, వారిలోర్కె నిరాకరింపబడెను. తుదకు కమీషనరుగారు విగ్రహములను పోలీసువారి సహాయముతో తీసివేసిరి.

రేపల్లె తాలూకాలో గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

రేపల్లె, ఫిబ్రవరి 18: రాష్ట్రప్రభుత్వానికి రైతాంగానికి సామరస్యం కుదుర్చవలెననే సంకల్పంతో గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారు రేపల్లె తాలూకాలోని ఇసుకపల్లి, బేతపూడి, పమిడిమర్రు, మంత్రిపాలెం గ్రామాదులలో పర్యటించి, అక్కడక్కడ జరిగిన బహిరంగసభలలో ప్రసంగించుచూ, భారతదేశాన్ని కోఆపరేటివ్ కామన్వెల్తుగానిర్మించుటకు కాంగ్రెస్ దృఢనిశ్చయంతో ఉన్నదని, సమసమాజ నిర్మాణమునకు సహకారోద్యమమే శరణ్యమని అనిరి. వీరివంటవెళ్లిన రాష్ట్ర రైతుకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అంచే జగన్మోహనరావుగారు, ధాన్యసేకరణ గురించి నెబుతూ అంచనాలలో పొరపాట్లు చేసినది అధికారులేగాని మంత్రుల తప్పేమీ లేదని అనిరి.

జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ప్రచారకోద్యోగి యం. భగవంతిరావుగారు, ప్రభుత్వం చేయుచున్న ప్రజోపయోగకర మగు పనులను గురించి తెలిపిరి.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగ కార్యనిర్వాహక సభ 25 తేదీ వుదయం 11 గం; లకు విజయవాడ గవర్నరుపేటలో వాణీ ప్రెస్ లో జరుగును.

TWA

టి డబ్లియు ఏ
మీద
అమెరికాకు

మీ ట్రావెల్ ఏజంటును కలుసుకోండి. లేదా దిగువచూపిన టిడబ్లియు ఏ ప్రదేశిని చూడండి.

బొంబాయి: టాప్‌సహార్ హోటల్
ఫోన్ 35041-42
మద్రాసు: 26 మౌంట్‌రోడు, ఫోన్ 84166
కిడ్డీ ప్రతాపిరింగ్సు, కనాట్ సర్కస్
ఫోన్ 8592
కరాచి: 34, జేకబ్ మాన్షన్, మార్టిమోర్ రోడు, ఫోన్ 3129

* వారంలో మీవారు ప్రయాణమంతా సమ్మతమైన ప్రదేశం నిరూపితమైన టి డబ్లియు ఏ విమానంలో చేయవచ్చును. మార్పులు చేయు ప్రశ్నే లేదు.
* అమెరికాకు బరోపాకు సులభమైన మార్గము ప్రజలకు నిరూపితమైన టి డబ్లియు ఏ విమానమునందే
* టి డబ్లియు ఏ వారిలోనుండు వాతావరణపు లెవెలులో ప్రయాణం చేయుండి. అలసి గారి తక్కువగాను వస్తుంటుంది.
* ఎనుకనే సీటులో హాయిగా ఆదమిగా విశ్రాంతి తీసుకోండి... టి డబ్లియు ఏవారి అందమైన "అదనపు" సౌకర్యములన్ని అనుభవించండి.

You can depend on TWA
TRANS WORLD AIRLINES
(INCORPORATED WITH LIMITED LIABILITY IN THE U.S. OF AMERICA)
U.S.A. • EUROPE • AFRICA • ASIA

అంతర్జాతీయ ప్రదర్శనములు
మిలాన్ & జూరిచ్
మిలాన్ ప్రదర్శనము 29-4-1951 జూరిచ్ ప్రదర్శనము 7-4-1951
* బొంబాయినుండి సరాసరి యీ రెండునగరాలకు ప్రయాణంచేసేదిత్రాన్సు వరల్డు ఎయిర్ లైన్సువారివిమానమెక్కి చేయిని జ్ఞాపకము చుకొనండి. టిడబ్లియు ఏవర్యటనలో ఈ రెండు ప్రదర్శనాలను కలిసిసందర్శించండి.
* ఆపద ముంచుకోవలసిన యింకొక లేదు.
లిమైటెడ్ ఎయిర్ ఎక్సిబిషన్-28 ఏప్రిల్

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?

నోటిని పరిమళభరిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది
అమ్లాలను విరిచివేసి మీ

రేడియో

ఫిబ్రవరి 27 మంగళవారం

విజయవాడ

ఉ 7-0 తెలుగున వా॥ 7-15 సంగీత శకలం 7-30 పదవవాద నత్యనారాయణ, వయొలిన్. 8-0 ఆంగ్లమున వా॥ 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 చిత్రవాణి (రి) పంతులమ్మ. మాయలోకం. పైలా మజాన్న. కిలుగురం. బామాయూన్. రోజీనయ్యా. డాంకర్. బాలం. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గాన నుర (రి) రాజం పుష్పవనం. పళని విజయలక్ష్మి 1-50 తెలుగున వా॥ 2-0 సితార్. వీణయ విద్వాంసుడు. 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 ఎ. ఎస్. ఎస్. రామమోహనిబాయ్. 6-0 ఆంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి. చర్చ. రచన. ఎస్. వి ఎస్. నరసింహమూర్తి. శాంతరూప. శక్తిగీతము. విశేషాలు. ప్రకటనలు. ధరలు వాతావరణము. 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం. అన్నమయ్య సంకీర్తనలు. గోష్ఠిగానము. 7-30 దమయంతి ఉద్యోగం రూపకం. రచన వింజమూరి శివరామారావు. 7-45 లయలాస 8-0 పదవవాద నత్యనారాయణ. వయొలిన్. 8-30 టి. ఎస్. ఎస్. రామమోహనిబాయ్. 9-0 ఆంగ్లమున వా॥ 9-15 విశ్వవిద్యాలయాలకు. ఆంగ్లమున కార్యక్రమం. 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వాగతము. 7-30 ఎ. వెంకటరామన్. 8-0 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1-0 మహిళామండలి పదవోయిలాలపారి భావగీతం. కావ్యధారములు. జాతక కథలు. ప్రవంగం. ఎస్. కళ్యాణసుందరీ జగన్నాథ్. వయొలిన్ వాద్యము. ఆరోగ్యమాత్రములు. సక్రమమైన భోజన అలవాట్లు. వైద్యుని ప్రవంగం. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 వీణం సంగీతం (రి) 2-10 (బి) పరె. 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు తమిళమున. 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 ఎస్. రాజం. వయొలిన్. 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము. ఆంగ్లమున 6-20 తిరువళ్లూర్. విజయరాఘవన్. 7-0 గీతమంజరి (రి) 7-30 తమిళమున వుపన్యాసము. 7-45 తిరుచెంగోడు పి. సుబ్రహ్మణ్యస్వామి. నాగస్వరం. తిరుచ్చినుండి. 9-0 ఆంగ్లమున వా॥ 9-15 హిందీ పాఠము. 9-30 (బి) పరె. 10-0 వాద్యసంగీతం (రి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 పూడామణి (రి) 7-30 (ఎ) పరె.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం. 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు. హిందీపాఠము. విపరీత వృక్షములు. ముట్టితే ముడుచుకొనే మొక్కలు ప్రవంగం. వి. వరదనాథ అయ్యంగార్ 1-0 గీతమాలిక (రి) 1-30 (ఎ) పరె. 1-40 వీణంసంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2-0 పారంగి నియ విద్యార్థులకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు భాషా పోషణ. మకముల ప్రవంగం వి. వెంకటరామయ్య. బృందగానము. 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు ప్రయోజకుల గాథలు ప్రాంక్లిన్. ప్రవంగం ఇ. కృష్ణం అయ్యంగార్. బృందగానము. పిల్లలపాటలు పాటకథలు. ప్రవంగం దేవులపల్లి కృష్ణశాస్త్రి.

సా॥ 5-30 (ఎ) పరె. 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయ గోష్ఠి. చర్చ రచన. ఎస్. వి. ఎస్. నరసింహమూర్తి. శాంతరూప శక్తిగేయం. విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం. అన్నమయ్య సంకీర్తనలు. గోష్ఠిగానము. 7-30 గ్రంథ విమర్శ. టి. కోదండరామయ్య. 7-45 (ఎ) పరె. 9-15 వన్నాసం తమిళమున పద్యనాటక 9-30 పూనా ఎస్. రాజగోపాలం. 10-0 (ఎ) పరె. 10-30 ముగింపు.

హైద్రాబాద్

7-0 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష. 7-20 సంగీతమున (రి) 7-30 సంగీత ప్రవేశకుల కార్యక్రమం 8-0 ఆంగ్లమున వా॥ 8-15 శాస్త్రీయ సంగీతం కుమార్ పిస్సే 8-35 గీతరజన్. రాజమణి 8-45 కుమార్ పిస్సే.

మ॥ 12-30 భజనావళి (రి) 1-0 సితార్ (రి) 1-10 కదంబం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 స్తుతి మాలిక (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం. 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 భక్తి రస కన్నయలాల్ రాజమణి 6-35 శుక్లా కుమార్ పిస్సే 6-45 గ్రామసీమ బంద బాకిరీకొలువులు టికెట్ బాబు పరిచయము వయొలిన్ పై జానపద రాగము 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ హైద్రాబాదులో ఆట వికలాంగుల బంజారాల ప్రవంగం కమల మనోహరరావు పల్నాటి వీరచరిత్ర బుర్రకథ జి. వి. స్వామి పార్టీ విశేషాలు మార్కెట్ధరలు వాతావరణము 8-15 శత్రువులైనవద్దు ఇదు అద్దెకివ్వటం అద్దెకుండటం ప్రవంగం ఎన్. వెంకటరావు. 8-30 కె. నరలక్ష్మి 9-0 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 హంత కుడెవరు? నాటిక రచన జి. రామశాస్త్రి 9-50 మధురగానము (రి) 10-0 శాస్త్రీయ సంగీతం కుమార్ పిస్సే 10-15 ముగింపు.

అమెరికా యుద్ధ సన్నద్ధం

వాషింగ్టన్, ఫిబ్రవరి 24: మరి కొంతకాలంలో సమగ్ర యుద్ధానికైనా, సమగ్ర శాంతికైనా అమెరికా సర్వసన్నద్ధం కాగలదని అమెరికన్ సర్వసమీకరణ వ్యవహారాల డైరెక్టరు భాగ్లెన్ విల్సన్ రేడియోలో ఈ పన్యసిస్తూ అన్నారు.

అమెరికా ఈ సమీకరణ వ్యవహారం అంతా రెండు అంతస్థులలో నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. (1) అమెరికా ఎటువంటి యుద్ధంలో పాల్గొనడానికైనా వీలుగా వస్తువుల ను సేకరించడం, (2) ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో వుండే అమెరికన్ పౌరులకు యుద్ధ పరికరాలు సుళువుగా సరఫరా అయ్యేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయడం.

రష్యన్ సేనాని హెచ్చరిక

మాస్కో, ఫిబ్రవరి 23: మరో ప్రపంచ సంగ్రామం వస్తే, పరపరిపాలన సాగించే సామ్రాజ్యాలన్నీ విశ్వస్తమైపోవటం తథ్యం అనీ, మాతృదేశ యోగక్షేమాలను కాపాడడానికి రష్యన్ సాయుధ సైన్యాలు సర్వసంసిద్ధంగా వున్నాయనీ, రష్యా భూసైన్య సేనాని మార్షల్ కోనీల్ ప్రవదాలో ఈ వేళ వ్రాశాడు.

గత రాత్రి మాస్కోలో సోవియట్ సేనానుల సమావేశం జరిగింది; దీంట్లో పాల్గొన్న వారిందర్లోకి ప్రముఖ పాత్రగా పేర్కొనదగినవారు ఈయనే.

హిందీపత్రికాధిపతుల సమావేశం

పాట్నా, ఫిబ్రవరి 23: న్యూస్ ప్రింటు ధరల పెరుగుదలనూ, కటికి కాటకాన్నీ గురించి చర్చించడానికై పాట్నాలోని 'నవ రాష్ట్ర' దినపత్రికకు మేనేజింగ్ డైరెక్టరు అయిన పండిత దేవవ్రతశాస్త్రిగారు పురమాయించిన హిందీ పత్రికాధిపతుల సమావేశం ఢిల్లీలో రేపు 27 వ తేదీనాడు జరగనున్నది.

ప్రభుత్వ కలాపాలలో ప్రజల సహకారం

కాంగ్రెస్‌వాదుల కర్తవ్యంపై జగ్జీవన్‌రాం ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: హజారాలో ఈ వేళ అసరాస్థానం జరిగిన పశ్చిమ బెంగాలు రాజకీయ సమావేశంలో భారత ప్రభుత్వ కార్మికశాఖామంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్‌గారు అధ్యక్షోపన్యాసం చేస్తూ, కాంగ్రెసుతో వేరుపడిపోయిన వారంతా మళ్లీ కాంగ్రెసులో ప్రవేశించి దేశాభ్యుదయం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

"దేశం కష్టాలపాలై వున్న ఈ సమయంలో సుస్థిరమైన పరిపాలన ఐక్యత అవసరమని ఎవరైనా గుర్తించకతప్పదు. అలాగే ఈ కష్టాలను గడిపి దేశాన్ని గట్టెక్కించగల సంస్థ కాంగ్రెసు తప్ప వేరొకటి లేదని కూడా ఒప్పుకోక తీరదు.

మనం అంతా కాంగ్రెసులో సుశిక్షితులైన సైనికులుగా పనిచేశాం. కేవలం సిద్ధాంతాలతోనే తృప్తిపడక వాటిని ఆచరణలోకి తీసుకోరావడానికి ప్రయత్నించి చాలవరకు కృతకృత్యులంకూడా అయినాము. పటాలోప రహితమైన నిస్స్వార్థసేవకు బెంగాలు కాంగ్రెసు వాదులు పెట్టింది పేరు; వీరు యిందుకు అనేకపర్యాయాలు గాంధీజీ ప్రశంసలను కూడా అందుకున్నారు. కాని దురదృష్టవశాత్తు బెంగాలు కాంగ్రెసు కార్యకర్తలు ఈనాడు ఐక్యతా పెడి గృహచ్ఛిద్రాలతో కుటుంబకలహాలతో సతమతమాతున్నారు. ఒకప్పుడు యావద్దేశానికి గర్వకారణంగానున్న భారత జాతీయకాంగ్రెసు ఇప్పుడు క్రమంగా ప్రజలలో ఒకవర్గం యొక్క విశ్వాసాన్ని కోలుపోతున్నట్టు కనిపిస్తున్నది. ఈవిపర్యాసాన్ని వారించడానికి కాంగ్రెసు వాదులంతా తమలోతాము ఐకమత్యాన్ని సాధించి కలిసి కట్టుగా కృషి చేయగలరని విశ్వసిస్తున్నాను. మన గృహచ్ఛిద్రాలను ఆసరాగా చూసుకొని చెలరేగి వాయివున్న దొంగ వ్యాపారస్థులు విధ్వంసకులు సంఘ విద్రోహులను అంకెకు తీసుకురావడానికి ప్రయత్నించాలి. ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యసమస్య ఆహారసమస్య. ఆహారధాన్యాలకు మనం విదేశాలమీద ఆధారపడవలసి వస్తోంది. విదేశాల వల్ల పొందే ఈ సహాయానికి బదులుగా మన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని మాత్రం ఏ పరిస్థితిలోనూ వారికి మనం కాకట్టా పెట్టకూడదు. అధికాహారోత్పత్తి విషయంలోఅయితేనేమి, మరే నిర్మాణ కార్యకలాపం విషయంలో అయితేనేమి ప్రభుత్వానికి ప్రజా సహకారం అవశ్యకం; ఇది లేకుండా ప్రభుత్వం ఏపనీ శీఘ్రంగా నిర్వర్తించలేదు."

ఢిల్లీలో వైజ్ఞానిక సభలు

ప్రపంచప్రముఖులకు ఆహ్వానములు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: డా॥ అంబేద్కర్. కె. ఎం. మున్షీ, ఆచార్య నరేంద్ర దేవ్, అశోక్ మెహతా, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, ఎం. ఆర్. మసానీ, ఫిలిప్ స్ప్రాట్, రుక్మిణీ అరండేల్, బుద్ధదేవ్ బోస్ తదితర ప్రముఖుల యాజమాన్యమున ఏర్పడిన వైజ్ఞానిక స్వాతంత్ర్య భారత కాంగ్రెసు సమావేశము ఇచ్చట మార్చి 28 నుంచి 4 రోజులపాటు జరుగనున్నవి.

మానవ విజ్ఞానాభివృద్ధికి మానసిక స్వాతంత్ర్యమే ముఖ్య ప్రాతిపదికమను విషయము చాటించుటయే రేపటి ఈ సభలకు మూలాదర్శము. భారత రచయితల, చిత్రకారుల కాంగ్రెసుకూడ ఈ సమావేశములో పాల్గొనును. మానవ స్వాతంత్ర్యము, కళాకారుల వ్యక్తిత్వములు, నైతిక, రాజకీయములలో గల వ్యక్తి పాత్రములను గూర్చి అనాదిగా నున్న ఆదర్శములలో వీరు తమకు గల విశ్వాసమును ప్రకటించెదరు.

ఇతర దేశముల నుండి కూడా మరికొంతమంది ప్రతినిధులు ఈ సమావేశమునకు రాగిలరని తెలియుచున్నది. స్టీఫెన్ స్పెండర్, డబ్లియు. హెచ్. ఆడెన్, జేమ్స్ బర్న్‌హామ్ గార్లు ఆహ్వానములకు తమ అంగీకారమును పంపియున్నారు. యూనెస్కోటుసతి, బెర్ట్రాండ్ రసెల్, ఆర్థర్ కోజ్లర్, అలడస్ హక్సలీ, జాన్ డ్యూయీ, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, లిన్‌యు-టాంగ్, అప్టన్ సిన్ క్లయిర్ జె. బి. ప్రీస్ట్లీ, లాల్ఫ్‌చంన్ గార్లకు కూడా ఆహ్వానములు పంపియున్నారు.

ఢిల్లీలో హస్తలిఖిత తాళపత్ర గ్రంథ ప్రదర్శన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: రేపటి నుండి యిచ్చట ప్రభుత్వ భవనమునందలి జాతీయ చిత్రవస్తు ప్రదర్శనశాలలో అపూర్వమగు హస్తలిఖిత తాళపత్ర గ్రంథముల ప్రదర్శన జరుగును. ఈ హస్తలిఖిత గ్రంథములు 15 వ శతాబ్దములో జెయిసల్ మీరులో స్థాపితమైన జనతాగ్రంథాలయ భాండాగారము వారివి. ఈ గ్రంథ భాండాగారములో బహు ప్రాచీన హస్తలిఖిత గ్రంథములు, క్రీ॥ శ॥ 10 వ శతాబ్దము నాటివి కలవు. ఈ భాండాగారములో తాళపత్రములపై 402, కాగితములపై ఒక వేయికి పైగా హస్తలిఖిత గ్రంథములు కలవు. ఈ గ్రంథముల అట్టలు అందమైన రంగులు కలవిగా నున్నవి. ఈ గ్రంథములకు కావలసిన తాళపత్రమును ప్రత్యేకముగా ఇండోనీషియా నుండి దిగుమతి చేసికొనిరని తెలియుచున్నది. ప్రతి తాళపత్రములోను 8 పంక్తులు కలవు. లిపి దేవ నాగరి.

అఖిల కర్ణాటక నిష్పక్ష మహాసభరు సన్నాహాలు

హుబ్బల్లి, ఫిబ్రవరి 23: వీలైనంతత్వరలో కర్ణాటకరాష్ట్ర నిర్మాణాన్ని సాధించే లక్ష్యంతో తలపెట్టిన అఖిల కర్ణాటక నిష్పక్ష మహాసభకు కార్యక్రమం నిర్ణయించడానికిన్ని, అందునుగురించి చర్చించడానికిన్ని త్వరలోనే ఆదవేనిలోని ఉరవకొండ మఠంలో కర్ణాటకంలోని ముఖ్య నాయకులందరినీ పిలిపించి సంభాషణలు సాగించడానికి ఆదవేనిలోని బళ్లారిజిల్లా కర్ణాటక ఏకీకరణ సమితివారు నిశ్చయించారని ఇక్కడికి వచ్చిన ఒకవర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

పరిశ్రమల అభివృద్ధి: కార్మిక సమస్యలు

ఢిల్లీ సభ నిర్ణయాలు

('ఆంధ్ర పత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: పరిశ్రమల అభివృద్ధిని పురస్కరించుకొని ఇక్కడ యీ వారంలో ఒకసభజరిగింది. ఈ సభలో తేలిన ముఖ్యవిషయాలు ఈవిధంగా వున్నాయి:

కార్మికుల మస్తరుగ్రహించడంలో ప్రమాణీకరణం అవసరం. మరి యీ మస్తరుప్రణాళికరిస్తే, కొన్ని కొన్ని పరిశ్రమలలో కార్మికులను తగ్గించవలసి వస్తుంది. సాంకేతిక నైపుణ్యం పెరిగి, కొత్తయంత్రాలు పెలకొల్పబడిన పక్షంలో గూడా ఎక్కువమంది కార్మికుల అవసరం తప్పుతూ వుంటుంది. కాని ఈ యంత్రాలు వున్నవాటికి అదనంగా తెచ్చిన వయితే, ఈ కార్మికో ద్వాసన అనవసరం. అయినా ఇట్టి ఉద్వాసన అవసరమైన చోట్ల, అది దేశంలో నిరుద్యోగాన్ని ఎక్కువ చేసేదిగా చూడరాదు.

పరిశ్రమలను క్రమబద్ధం చేయడానికి గానున్న కార్మికులకు మించి అదనంగా ఎవరిని చేర్చుకో కూడదు. మరణంవల్ల, రిటైర్‌మెంటువల్ల, పనిలోంచి తొలగడంవల్ల ఏర్పడిన ఖాళీలను నింపరాదు. కార్మికులు అదనంగా వుంటే వారికి ఇతర శాఖల్లో పనిచూపాలి. కార్మికులలో వయస్సు గడిచిన వారికి తృణమో, పణమో ముట్టచెప్పి స్వచ్ఛందంగా రిటైరయ్యే పద్ధతులనుగూడా ఆలోచించాలి. ఉద్వాసన చెప్పడంలో ముందుగా కొత్తగా చేర్చుకున్న వారితోనే ప్రారంభించాలి. అదీగాక ఉద్వాసన చెప్పడంలో కార్మికులకు, యజమానులకు మధ్య ఒప్పందం కుదరాలి. మరీ అవసరమై, పనిలేనిచోట్ల ఉద్వాసన చెప్పడంలో దోషం ఏమీలేదు.

ఉద్వాసన పొందిన కార్మికులు తమకు యజమానులు ఇచ్చే తృణమో, పణమో పుచ్చుకున్నా పుచ్చుకోవచ్చు. లేదా కొత్త ఉద్యోగాలకని శిక్షణను పొందవచ్చు. అదీకాక ఇట్టి కార్మికులకు పునరావాసాది సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఒక పథకాన్ని గూడా తయారు చేయాలి. వారికి శిక్షణ ఇప్పించడం, ఆ శిక్షణ ఖర్చులు భరించడం ప్రభుత్వం వహించాలి. ఈ శిక్షణ కాలం ప్రమాణం తొమ్మిదినెలలు.

ఏ కర్మాగారాన్నన్నా పూర్తిగా మూసివేస్తే నిరుద్యోగులయ్యే కార్మికుల స్థితిని గూర్చి పరిశీలన జరగలేదు. ఒక షిఫ్టును, షిఫ్టును మూసివేయడాన్ని గూర్చి ఇంకా సమాలోచనలు జరుగుతాయి.

పరిశ్రమలను క్రమబద్ధం చేయడంవల్ల లాభాలలో కార్మికులకు గూడా భాగాలు పెట్టాలి. కార్మికులు బాగా పనిచేసి, ఎక్కువ లాభాలు రావడానికి తోడ్పడినట్లయితే, అట్టి లాభాలలో వారికి తగిన ఏర్పాట్లు ఉండాలి.

కార్మికుల ప్రతినిధులు ఉత్పత్తికి, కార్మికుల శ్రేయస్సుకు సంబంధించిన ఇతర అంశాలను గూడా తేల్చి, ఈ పథకాన్ని త్వరలో అమలు జరపాలని పట్టుదల పట్టారు. హింద్‌మజ్దూర్ సభ ప్రతినిధులు ఈ పథకంలో వున్న మంచి విషయాలను అంగీకరించారు. గాని, కార్మికులను పనిలోంచి బయటకు నెట్టేవిధంగా పరిశ్రమల క్రమపద్ధం చేయరాదన్నారు. పని భారాన్ని పెంచి, పనివాండ్రను బయటకు పంపే ఆలోచనలు చేసే, వాటికి ప్రతిగా ఈ క్రింది సూచనలను అంగీకరించాలని కోరారు.

ఇతరత్రా పని చూపించడం; నిరుద్యోగ సౌకర్యాలు; తగిన పరిహారం; పని భారానికి తగినట్లు జీతాలను పెంచడం; ప్రావిడెంటు ఫండు; మొదలైనవి ఆ సూచనలు.

జపాన్ పారిశ్రామిక సంపద: రష్యా ఆరోపణకు జవాబు

లాహోర్, ఫిబ్రవరి 23: సైనికదృష్ట్యానూ యుద్ధతంత్రరీత్యానూ తాను పెట్టుకున్న లక్ష్యాలను సాధించే నిమిత్తం అమెరికా, జపాను పారిశ్రామిక సంపదను యావత్తూ దుర్వినియోగపరుస్తున్నదని చెబుతూ రష్యన్ ప్రతినిధి ఆసియా దూరప్రాచ్య ఆర్థిక కమిషన్ తాలూకు వాణిజ్య పారిశ్రామిక సంఘ సమావేశంలో ఆరోపణ చేశాడు; దీనిని అమెరికా ప్రతినిధి మెరిల్ గా యీ వేళ ఖండనచేస్తూ, ఇలాంటి అపప్రచారం చెయ్యటం రష్యన్లకు నిత్యకృత్యాల్లో భాగం అనీ, జపానులో సైనిక వ్యయం యిప్పుడు యెంత తగ్గిపోయిందో, పారిశ్రామిక వ్యవసాయిక ఉత్పత్తి ఎన్నింతలుగా పెరిగి విదేశాలతో వాణిజ్య వ్యాపారాలు ఎలా అభివృద్ధి అవుతున్నదీ గమనిస్తే యీ ఆరోపణలో వున్న సత్యాసత్యాలు తేలిపోతాయనీ అన్నారు.

జపానులో సైనికంగా పనికి వచ్చే పరిశ్రమలన్నిటినీ ధ్వంసం చేయించారని మెకార్థర్ ఇదివరకు అనేకసార్లు ప్రకటించి వుండడమేగాక అందుకు అనేక దాఖలాలుకూడా చూపించాడు. అంటూ అమెరికా ప్రతినిధి రష్యన్ ప్రతినిధి ఆరోపణలను పూర్వపక్షం చేశాడు.

ఫ్రెంచి పార్లమెంటులో పార్టీల ఎత్తుపై ఎత్తులు

పారిస్, ఫిబ్రవరి 23: ఈ ఏకు ఫ్రాన్సులో జరగవలసిన సార్వజనిక ఎన్నికల్లో వోటింగుపద్ధతిని మార్చటానికి పార్లమెంటులో ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నవి. వివిధపార్టీలూ తమబలం దెబ్బతినే పద్ధతులను నెగ్గకుండా చేయటానికి తీవ్రంగా పోరాడుతున్నవి.

ప్రధాని ప్లవాన్ ప్రభుత్వం ఎన్నికల పద్ధతిని సవరిస్తూ ఒకబిల్లును ప్రతిపాదించింది. దీనిమీద మంగళవారం వోటింగు జరుగుతుంది. ఆ బిల్లును తమపట్ల విశ్వాసప్రకటన తీర్మానంగా పరిగణించి వోటు చేయవలసినదని ప్లవాన్ విజ్ఞప్తి చేశారు.

నేటి సమావేశంలో కమ్యూనిస్టులు, కాథలిక్‌లు—అన్నిటిలోకీ బలమయినపార్టీలు—డబుల్ బాలెట్ పద్ధతిని ఓడించారు. కమ్యూనిస్టులు, ప్రభుత్వ పక్షంవాళ్లు సింగిల్ బాలెట్ పద్ధతిని ఓడించారు. కమ్యూనిస్టులు ప్రస్తుతపద్ధతే ఉండాలంటారు.

క్రీడా రంగం

మద్రాసు ఫుట్‌బాల్ పోటీ

మద్రాసు, ఫిబ్రవరి 25: మద్రాసు యునైటెడ్ క్లబ్బువారు నడుపుతున్న ఫుట్ బాల్ పోటీలో నిన్న సాయంకాలం తిలక్ మైదాన్‌లో జట్టు, మినర్వాక్లబ్బు జట్టును 2-1 గోలులతో ఓడించి సెమీఫైనల్సుకు వచ్చేను. తిలక్ మైదాన్‌జట్టులో వానుమంతరావు ఆటలో మంచి నైపుణ్యం ప్రదర్శించి తనజట్టు విజయమొందుటకు కారకుడయ్యెను. రెండుపక్షములుకూడ బాగుగా ఆడినవి.

దక్షిణ భారత జోనల్ బిలియర్డ్సు

చెన్నపురి ఆంధ్రమహాసభవారు నడుపుతున్న దక్షిణ భారత జోనల్ బిలియర్డ్సు ఛాంపియన్ షిప్పునందు శనివారం సాయంకాలం వి. ఆర్. ఫ్రీర్, చునీలాల్ డి. పాను 730-353 స్కోరుతో ఓడించి సెమీఫైనల్సుకు వచ్చేను. న్యూకర్ ఆటలో కూడ వి. ఆర్. ఫ్రీర్, ఎస్. రామచంద్రన్‌ను 40-51. 49-38, 54-26 స్కోరుతో ఓడించి సెమీఫైనల్సుకు వచ్చేను. ఎస్. జె. కోయల్ హోకు సి. కె. రాజగోపాల్‌పై వాకోవర్ లభించి సెమీఫైనల్సుకు వచ్చేను.

ప్రెస్ క్లబ్బు టేబుల్ టెన్నిస్

మద్రాసు ప్రెస్ క్లబ్బు టేబుల్ టెన్నిస్ టూర్నమెంటులో శనివారం సాయంకాలం ఎం. పి. రాధాకృష్ణ, వి. గణపతిలు హాండీకాప్ డబుల్సు ఫైనలులో ఎం. ఎస్. వి. రమణి, వి. శేషాద్రిలను ఓడించిరి. సింగిల్సులో కె. ఎస్. రాజన్, కె. ఎస్. నరసింహాచే ఓడించెను.

రంజీ ట్రాఫీ క్రికెటు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 24: రంజీ ట్రాఫీ క్రికెటు పశ్చిమప్రాంత టైనలు బొంబాయి, గుజరాత్ జట్టులకు నేడు ఇక్కడ ప్రారంభమైనది. ఈ ఆటమొత్తం 4 రోజులు జరుగుతుంది. బొంబాయిజట్టు ముందు బాటింగు చేయట మారంభించి మొదటి ఇన్నింగ్సులో మొత్తం 229 పరుగులు చేసిరి. అనంతరం గుజరాత్ జట్టు బాటింగు చేయటం మొదలుపెట్టి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి ఒక వికెట్టు నష్టమునకు 43 పరుగులుచేసిరి.

కొలంబోలో క్రికెటు టెస్టు

కొలంబో, ఫిబ్రవరి 24: కామన్వెల్తు జట్టునకు, ఇండియా పాకిస్తాన్, సింహళం జట్టునకు నాలుగురోజుల క్రికెటు టెస్టు ఆట నేడు ఇక్కడ ప్రారంభమైనది. ఇండియా పాకిస్తాన్ సింహళం జట్టునకు విజయహారతే కాస్టెట్‌గా ఉండెను. కామన్వెల్తు జట్టు ముందు బాటింగుచేయట మారంభించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 6 వికెట్లు నష్టమునకు 223 పరుగులు చేసిరి. ఎమ్మెట్ 36, ఐకిన్ 5, ఫిష్‌లాక్ 31, వోరెల్ 54, ఏమ్సు 16, గ్రేవ్స్ 8 పరుగులు అవుటయిరి. వికెట్ కీపరుగా ఇమ్తియాజ్ అహమ్మద్ (పాకిస్తాన్) మంచి నైపుణ్యం ప్రదర్శించుచుండెను.

జర్మనీ పునరాయుధధారణ

అమెరికా పట్టుదల

వాషింగ్టన్, ఫిబ్రవరి 24: రష్యా అంగీకరించినా అంగీకరించకపోయినా జర్మనీని పునరాయుధధారణ చేయించాలని అమెరికా పట్టుదలగా వుందనీ, అగ్రరాజ్య చతుష్టయ సమావేశానికి అమెరికా ఈ కృతనిశ్చయంతోనే హాజరు కాబోతున్నదని, అమెరికా ప్రభుత్వాధికారులు యీ వేళ వెల్లడించారు. ఏది ఏమైనా ఈ విషయంలో మాత్రం జనక్కితీయటం గాని సంశయించడంగాని ఎంతమాత్రం పనికి రాదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌ఆచిసన్ అభిప్రాయపడుతున్నట్టుగా వారు వ్యాఖ్యానించారు.

అట్లాంటిక్ సైన్యానికి పశ్చిమ జర్మనీ త్వరలోనే సైన్యాలను సప్లయి చేయగలదని ఆశిస్తున్నామనిన్నీ వారు అన్నారు.

జర్మనీకి విదేశాంగవ్యవహారాలనిర్వహణలో కూడా త్వరలోనే స్వాతంత్ర్యం ఇవ్వబడుతుందనీ, జర్మనీకి ఒక స్వంత విదేశాంగ కార్యాలయం అంటూ ఏర్పాటు కావడానికి యిక కొన్ని రోజులు, మహాఅయితే కొన్ని వారాలకన్నా పట్టదనీ కూడా వారు చెప్పారు.

అమెరికా బ్రిటన్ ఫ్రాన్సులు విదేశాంగ విధానాన్ని సూత్రప్రాయంగా మాత్రం నిర్దేశిస్తు వుంటాయి. నిత్యకృత్యంలో దాని అచరణభాగానికి సంబంధించినంత వరకు జర్మనీకి సంపూర్ణ స్వాతంత్ర్యం వుంటుంది. జర్మనీతో యుద్ధస్థితి అంతమైనట్లుగా ప్రకటిస్తూ, ప్రభుత్వం కాంగ్రెసుకు త్వరలోనే ఒక బిల్లు కూడా ప్రతిపాదించబోతున్నట్లు తెలుస్తున్నది.

నేను ఇక్కడ ప్రారంభమైనది. ఇండియా పాకిస్తాన్ సింహళం జట్టునకు విజయహారతే కాస్టెట్‌గా ఉండెను. కామన్వెల్తు జట్టు ముందు బాటింగుచేయట మారంభించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 6 వికెట్లు నష్టమునకు 223 పరుగులు చేసిరి. ఎమ్మెట్ 36, ఐకిన్ 5, ఫిష్‌లాక్ 31, వోరెల్ 54, ఏమ్సు 16, గ్రేవ్స్ 8 పరుగులు అవుటయిరి. వికెట్ కీపరుగా ఇమ్తియాజ్ అహమ్మద్ (పాకిస్తాన్) మంచి నైపుణ్యం ప్రదర్శించుచుండెను.

సుఖంగా నిద్రించండి.... ఉత్సాహంగా మేల్కొండి



ఫేవర్ లూబా గడియారంతో

మీ జాజ్ అలారం మిమ్ము లేపుతుందనే నిండు ధైర్యంతో హాయిగా నిద్రించండి. పేరొందిన యీ అలారం నిర్విరామంగాను నెమ్మదిగాను లేపినప్పుడు మేల్కొనండి. నం. 8445 సాదా డయలు రు. 28/- నం. 8445 రేడియం డయలు రు. 29.8/- ఇతర మాడల్సు రు. 36/- నుండి రు. 72/- ల వరకు కలవు. సచిత్రమైన కైపుతో లాగును అడగండి.

JAZ

జాజ్ పైంటీసుం కన్నిటికీ పిట్ట ప్రేడ్ మార్కు వుండును. అవి ఫేవర్ లూబా అండ్ కో లిమిటెడ్ వారిచే మాత్రమే దిగుమతి చేయబడి వారి షోరూములలోగాని వారి రిజస్టర్డు డీలర్లచేగాని అమ్మబడును.

FAVRE-LEUBA

ఫేవర్ లూబా అండ్ కో లిమిటెడ్., బొంబాయి & కలకత్తా.

మీ డబ్బును

పెట్టుబడి పెట్టండి

3 1/2 % రాబడి పన్ను లేదు

భారత ప్రభుత్వపు పది సంవత్సరముల ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్ లో

భద్రతకు

డిపాజిట్లను బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులలో గల ఇండియా రిజర్వు బ్యాంకులలోనూ. ఇతరత్ర ట్రెజరీ లావాదేవీలు గల ఇంపీరియల్ బ్యాంకు బ్రాంచీలలోనూ పుచ్చుకుంటారు.

మంచి ప్రతిఫలానికి

వడ్డీని, సొమ్ము డిపాజిట్‌చేసిన తేదీ మొదలు. ప్రతి పన్నెండు నెలల కొకసారి. సూటిగా 3 1/2% వంతున అయిన వడ్డీ మొత్తాన్ని. ఏ ప్రభుత్వపు ట్రెజరీనుండి అయినా. పొందవచ్చును. లేక డిపాజిట్ చేసిన ఆయన/ఆమెయొక్క విలాసానికి పబ్లిక్ డెట్ ఆఫీసువారు పంపగలరు.

మూలధనాన్ని సులభంగా తిరిగి పొందుటకు

10 ఏళ్ల పూర్తికాగానే డిపాజిట్ మొత్తాన్ని పొందవచ్చు. కాని. అంతలోగానే అవసరమైనచో. డిపాజిట్ చేసిన ఒక నెల తర్వాత. ఎప్పుడైనా సరే, లాభసాటియైన డిస్కౌంటు రేటువంతున. డిపాజిట్ కాలపరిమితినిబట్టి వృద్ధిపైన నికర మొత్తాన్ని పొందవచ్చును.

మీరు మరువవద్దు సుమండీ!

రాబడిపన్ను మినహాయ